## విలేకరులు కావలెను

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Telangana | సంపుటి: 1, సంచిక: 164 | volume: 1, Issue:164 | ఆదివారం 11 జనవరి 2026 పేజీలు : 8 వెల : 3.00


## గుండె జబ్బుల నివారణను మిషన్‌గా తీసుకెళ్లాలి




**హైదరాబాద్:** గుండె సంబంధిత వ్యాధులను నివారించాలన్న లక్ష్యంతో సమాజమంతా కలిసికట్టుగా ఒక మిషన్‌లా పనిచేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్డియాలజిస్టులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ అందిస్తే దేశవ్యాప్తంగా అనేక ప్రాణాలను కాపాడగలమని ఆయన అభిప్రాయపడ్డారు.నిఇంటర్వెన్షనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రెయినింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరుగుతున్న ఫెలోస్ ఇండియా సదస్సు-2026లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలోని వివిధ రాష్ట్రాలతో పాటు దక్షిణాసియా దేశాల నుంచి దాదాపు 500 మంది కార్డియాలజిస్టులు మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో పాల్గొంటున్నారని తెలిపారు. ఈ దిశగా వైద్యులు తమ సలహాలు, సూచనలతో ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. ఆధునిక సాంకేతికత ప్రపంచాన్ని వేగంగా మార్చుతున్న తరుణంలో ఆరోగ్య రంగం కూడా హైటెక్‌గా మారుతోందని, టెక్నాలజీ పరంగా అప్‌డేట్ అవుతున్నప్పటికీ మానవీయ స్పర్శను ఎప్పుడూ మర్చిపోవద్దని హితవు పలికారు.నిఇటీవల గుండె సంబంధిత వ్యాధులతో మరణాలు పెరుగుతున్న నేపథ్యంలో గుండె జబ్బుల నివారణను ఒక ఉద్యమంలా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. విద్యార్థులకు సీపీఆర్ వంటి ప్రాథమిక ప్రాణరక్షణ నైపుణ్యాలు నేర్పితే అత్యవసర పరిస్థితుల్లో అనేక ప్రాణాలను కాపాడగలమని, గుండె వ్యాధులపై అవగాహన పెరిగితే సమాజం మొత్తానికి మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఆరోగ్య సంరక్షణలో నాణ్యతా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రపంచ స్థాయిలో ఉత్తమ హెల్త్‌కేర్ అందించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నిఈ సదస్సులో ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్. ప్రతాప్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎ. శరత్ రెడ్డి సహా పలువురు ప్రముఖ కార్డియాలజిస్టులు, వైద్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## దక్షిణాఫ్రికా జలాల్లో 'విల్ ఫర్ పీస్ 2026' నౌకా విన్యాసాలు ప్రారంభం




**కేప్‌టౌన్ / దక్షిణాఫ్రికా:** దక్షిణాఫ్రికా తీర జలాల్లో బహుళజాతీయ నౌకా విన్యాసాలు 'విల్ ఫర్ పీస్-2026' ప్రారంభమయ్యాయి. సైమన్స్ టౌన్ నౌకాదళ కేంద్రంగా ఈ విన్యాసాలు నిర్వహిస్తున్నారు. ఈ సాధనల్లో చైనా, దక్షిణాఫ్రికా నౌకాదళాలు ప్రధానంగా పాల్గొంటుండగా, రష్యా, ఇరాన్ నౌకలు కూడా భాగస్వామ్యమయ్యాయి.నిఈ విన్యాసాల ప్రధాన లక్ష్యం సముద్ర భద్రతను బలోపేతం చేయడం, సురక్షిత నావిగేషన్ పద్ధతులను మెరుగుపరచడం అని అధికారులు తెలిపారు. సముద్రంలో సంభవించే సవాళ్లను సమిష్టిగా ఎదుర్కొనే సామర్థ్యాన్ని పెంపొందించడమే లక్ష్యంగా వ్యూహాత్మక సాధనలు చేపడుతున్నారు.నినౌకల సమన్వయం, సమాచార మార్పిడి, శోధన-రక్షణ చర్యలు, సముద్ర మార్గాల భద్రత వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు వెల్లడించారు. బహుళజాతీయ సహకారం ద్వారా ప్రాంతీయ సముద్ర స్థిరత్వానికి తోడ్పడాలని నిర్వాహకులు పేర్కొన్నారు.నిసైమన్స్ టౌన్ కేంద్రంగా జరుగుతున్న ఈ విన్యాసాలు అంతర్జాతీయ నౌకాదళాల మధ్య పరస్పర అవగాహనను పెంపొందించడంలో కీలకంగా నిలుస్తాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## చలి తీవ్రతకు వణుకుతున్న ఢిల్లీ..



**ఢిల్లీ:** దేశ రాజధాని ఢిల్లీలో చలి తీవ్రత పీక్‌కు చేరింది. శనివారం ఉదయం నగరంలో కనిష్ట ఉష్ణోగ్రత 4.2 డిగ్రీలకు పడిపోయింది. ఈ సీజన్‌లో ఇదే అత్యల్ప ఉష్ణోగ్రతగా వాతావరణ శాఖ వెల్లడించింది. సాధారణ సగటుతో పోలిస్తే ఉష్ణోగ్రతలు 2.7 డిగ్రీల మేర తక్కువగా నమోదయ్యాయి. సఫ్దర్‌జంగ్‌లో 4.2, పాలంలో 4.5, లోధీ రోడ్డులో 4.7, రిడ్జ్‌లో 5.3, ఆయానగర్‌లో 4.5 డిగ్రీలుగా కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. తీవ్రమైన చలితో నగరవాసులు వణికిపోతూ చలిమంటలు వేసుకొని ఉపశమనం పొందుతున్నారు.నిఅదే సమయంలో నగరమంతా దట్టమైన పొగమంచు కమ్ముకుంది. దృష్టి దూరం దాదాపు శూన్యానికి చేరడంతో రహదారులపై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పొగమంచు ప్రభావంతో విమాన రాకపోకలపైనా పెద్ద ఎత్తున ప్రభావం పడింది. ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చే, వెళ్లే అనేక విమానాలు రద్దుకాగా, కొన్ని ఆలస్యంగా నడిచాయి, మరికొన్నింటిని ఇతర నగరాలకు మళ్లించారు.నిమరోవైపు గాలి నాణ్యత అత్యంత దయనీయ స్థాయికి చేరింది. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రకారం శనివారం ఉదయం నగర సగటు గాలి నాణ్యత సూచిక 358గా నమోదైంది. నెహ్రూ నగర్‌లో 426, ఆనంద్ విహార్‌లో 422, వివేక్ విహార్‌లో 408, సిరిఫోర్ట్‌లో 404, పట్పర్‌గంజ్‌లో 400, ద్వారకా సెక్టార్ 8లో 399, ఓఖ్లా ఫేజ్ 2లో 398, జేఎల్ఎన్ స్టేడియంలో 394, ఆర్కే పురం, చాందినీ చౌక్ ప్రాంతాల్లో 390, రోహిణిలో 372, పంజాబీ బాఘ్, ముంద్కా ప్రాంతాల్లో 368, అశోక్ విహార్‌లో 359, బావనాలో 346, ఆయా నగర్‌లో 344, అంతర్జాతీయ విమానాశ్రయ టర్మినల్ 3 వద్ద 325, అలీపూర్ ప్రాంతంలో 302గా గాలి నాణ్యత సూచిక నమోదు అయ్యింది. తీవ్రమైన చలి, కాలుష్యం నేపథ్యంలో ప్రజలు అత్యంత జాగ్రత్తలు పాటించాలని అధికారులు సూచిస్తున్నారు.

## అమెరికాతో కలిసేది లేదు..



**నూక్:** అమెరికా ప్రభుత్వానికి లొంగిపోయేది లేదని, ఆ దేశంతో ఎట్టి పరిస్థితుల్లోనూ కలవబోమని గ్రీన్‌ల్యాండ్ పార్లమెంట్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది. శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశంలో పార్లమెంట్‌లోని అన్ని రాజకీయ పార్టీలు కలిసి ఈ కీలక నిర్ణయం తీసుకున్నాయి. ఆర్కిటిక్ ప్రాంతంలో ఉన్న గ్రీన్‌ల్యాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు అమెరికా ప్రయత్నాలు చేస్తుండటం, ఆ దేశ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల చేసిన వ్యాఖ్యలు ఈ నిర్ణయానికి నేపథ్యంగా మారాయి.నిగ్రీన్‌ల్యాండ్‌ను కొనుగోలు చేయడం ద్వారా లేదా అవసరమైతే సైనిక చర్యల ద్వారానైనా తమ ఆధీనంలోకి తీసుకునే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో అంతర్జాతీయంగా తీవ్ర చర్చ మొదలైంది. అవసరమైతే ఒక్కో పౌరుడికి లక్షల డాలర్లు ఇవ్వడానికీ సిద్ధమని ఆయన వ్యాఖ్యానించడం గ్రీన్‌ల్యాండ్ ప్రజల్లో ఆగ్రహాన్ని రేపింది. తమ పొరుగు దేశంగా రష్యా లేదా చైనా ఉండటం ఇష్టం లేదని, గ్రీన్‌ల్యాండ్ తమ జాతీయ భద్రతకు కీలకమని ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై నాటో దేశాలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశాయి.నిఈ పరిణామాల నేపథ్యంలో గ్రీన్‌ల్యాండ్ పార్లమెంట్ స్పందిస్తూ తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకుంటామని స్పష్టం చేసింది. మేము అమెరికన్లుగానో, డేన్లుగానో ఉండాలనుకోవడం లేదని, గ్రీన్‌ల్యాండర్లుగానే కొనసాగాలనుకుంటున్నామని ప్రజా ప్రతినిధులు స్పష్టంగా పేర్కొన్నారు. అదే సమయంలో డెన్మార్క్ నియంత్రణలో కూడా కొనసాగాలనే ఉద్దేశం తమకు లేదని తెలిపారు. గ్రీన్‌ల్యాండ్ సార్వభౌమత్వం, స్వయం నిర్ణయ హక్కు తమ ప్రజల చేతుల్లోనే ఉండాలని పార్లమెంట్ తీర్మానంలో స్పష్టం చేసింది.

## రివార్డ్ పాయింట్ల పేరుతో మోసాలు




**హైదరాబాద్:** రివార్డ్ పాయింట్లు, క్యాష్‌బ్యాక్ పేరుతో సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేస్తున్నారని తెలంగాణ పోలీసులు హెచ్చరించారు. క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్లు, క్యూపే పాయింట్లు, లాయల్టీ పాయింట్లు అంటూ వస్తున్న సందేశాలు, కాల్స్‌ను నమ్మవద్దని సూచించారు. ఇటువంటి మోసాల ద్వారా బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతున్న ఘటనలు పెరుగుతున్నాయని తెలిపారు.నితెలియని నంబర్ల నుంచి వచ్చే లింకులు, క్యూఆర్ కోడ్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని పోలీసులు స్పష్టం చేశారు. నకిలీ వెబ్‌సైట్లు, యాప్‌ల ద్వారా ఓటీపీలు, బ్యాంకింగ్ వివరాలు సేకరించి మోసాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు. ముఖ్యంగా "రివార్డ్ పాయింట్లు త్వరలో గడువు ముగుస్తాయి" అనే సందేశాలతో ప్రజలను భయపెట్టి లింకులు క్లిక్ చేయిస్తున్నారని తెలిపారు.నిడబ్బు పోతే తిరిగి పొందలేమని, తక్షణమే చర్యలు తీసుకోకపోతే నష్టం జరుగుతుందని బెదిరింపులకు గురిచేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. ఇలాంటి సందర్భాల్లో ఎలాంటి వివరాలు ఇవ్వకుండా వెంటనే కాల్ కట్ చేయాలని సూచించారు. బ్యాంకులు, అధికారిక సంస్థలు ఎప్పటికీ ఫోన్, సందేశాల ద్వారా వ్యక్తిగత వివరాలు అడగవని గుర్తుంచుకోవాలని తెలిపారు.నిసైబర్ మోసాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా సమీప పోలీస్ స్టేషన్‌ను లేదా సైబర్ క్రైం విభాగాన్ని సంప్రదించాలని తెలంగాణ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారానే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చుని, జాగ్రత్తే ఉత్తమ రక్షణ అని మరోసారి పోలీసులు గుర్తు చేశారు.

## ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్‌లో రూ.2.58 కోట్లు మోసపోయిన మాజీ ఐపీఎస్ అధికారి భార్య



**హైదరాబాద్:**స్టాక్ మార్కెట్ ఇన్వెస్ట్మెంట్ పేరుతో సైబర్ నేరగాళ్లు మాజీ ఐపీఎస్ అధికారి భార్యను మోసం చేసి రూ.2.58 కోట్లను కాజేసిన ఘటన హైదరాబాద్‌లో వెలుగుచూసింది. వాట్సాప్ ద్వారా వచ్చిన సందేశాలను నమ్మిన బాధితురాలు భారీ మొత్తంలో పెట్టుబడి పెట్టి మోసపోయినట్లు పోలీసుల విచారణలో తేలింది.నిస్టాక్ మార్కెట్ ట్రేడింగ్ చిట్కాలు అందిస్తామని వాట్సాప్ ద్వారా వచ్చిన సందేశాల ఆధారంగా, అవగాహన లేక తన భర్తను కూడా సంబంధిత వాట్సాప్ గ్రూప్‌లో యాడ్ చేసినట్లు బాధితురాలు పోలీసులకు తెలిపింది. ఆ గ్రూప్‌లో 500 శాతం లాభాలు వస్తాయని సైబర్ నేరగాళ్లు నమ్మించారు. ఈ తరహా పెట్టుబడి ఆఫర్లను నమ్మవద్దని, ముఖ్యంగా వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా వచ్చే అధిక లాభాల హామీలు ఎక్కువగా మోసాలేనని పోలీసులు ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.

## మన వార్త న్యూస్ కథనాలు అద్భుతం ఎన్ సీ సంతోష్

**-మన వార్త న్యూస్ నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణ...**

**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** సిద్ధిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం మన వార్త న్యూస్ పేపర్ 2026 నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరించిన బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్ అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మన వార్త న్యూస్ పేపర్ ప్రజా సమస్యలపై నిరంతరం ప్రత్యేక కథనాలు రాస్తున్న యాజమాన్యానికి అభినందనలు తెలిపారు మన వార్త రిపోర్టర్ మురళి గజ్వేల్ నియోజక వర్గంలో నిరంతరం వార్తలు రాస్తూ మంచి గుర్తింపు తెచ్చుకున్న మురళికి ప్రత్యేక అభినందనలు తెలిపారు



## సిఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళి కి మన వార్త క్యాలండర్ అందజేత



**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో శనివారం గజ్వేల్ సిఐ రవికుమార్, ట్రాఫిక్ సిఐ మురళి కి మన వార్త క్యాలెండర్స్ అందజేసిన మన వార్త న్యూస్ రిపోర్టర్ మురళి ఈ సందర్భంగా సిఐ రవికుమార్ ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మన వార్త న్యూస్ పేపర్ యాజమాన్యానికి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న మన వార్త యాజమాన్యం ముమ్ముందు మరింత ప్రజా ప్రయోజనాల కోసం పని చేయాలని కోరుతూ మన వార్త రిపోర్టర్ మురళి కి ప్రత్యేక అభినందనలు తెలిపారు

## శ్రీ వాణి హై స్కూల్లో ముందస్తు భోగి సంక్రాంతి వేడుకలు..



**-పండుగ వాతావరణంలో సంబరాలు...**

**ఇల్లంతకుంట,జనవరి 10 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ వాణి హై స్కూల్లో శనివారం ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భోగి మంటలు వెలిగించి,పాలు పొంగించడం,విద్యార్థులకు భోగి పండ్లు పోయడం వంటి సంప్రదాయ కార్యక్రమాలు చేపట్టారు. అలాగే విద్యార్థులలో సాంస్కృతిక చైతన్యం పెంపొందించేందుకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు,ఉపాధ్యాయులు నిర్వహించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ గణగోని శ్రీకాంత్,ప్రిన్సిపాల్ కొయ్యడ సత్యనారాయణతో పాటు ఉపాధ్యాయులు శిల్ప,సుష్మ,తిరుమల,మౌనిక,లావణ్య,రేష్మ,స్వర్ణ,స్వప్న,రవళి,కరుణ,విజయలక్ష్మి,రేణుక,రమ్య,రాజు,బాబు,శ్రీనివాస్ తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ,సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు ఎంపికైన ఇల్లంతకుంట విద్యార్థి...

**-స్మార్ట్ గ్లౌజ్ ప్రాజెక్టుకు గుర్తింపు...**

**ఇల్లంతకుంట,జనవరి 10 (మన వార్త ప్రతినిధి):**కామారెడ్డి జిల్లాలోని శ్రీ విద్యానికేతన్ హై స్కూల్‌లో జనవరి 7 నుంచి 9 వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి రాజ్యస్థరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శిని2026లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ఇల్లంతకుంట విద్యార్థిని వడ్నాల రేష్మ రూపొందించిన స్మార్ట్ గ్లౌజ్ ప్రాజెక్టు ఉత్తమంగా నిలిచి జాతీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఎంపికైంది. హెల్త్ అండ్ హైజిన్ ఉప అంశంలో ఈ ప్రాజెక్టు ప్రతిభ చూపింది. ఈ ప్రాజెక్టుకు పాఠశాలలో జీవశాస్త్రం బోధిస్తున్న వుడత మహేష్ చంద్ర గైడ్ టీచర్‌గా వ్యవహరించారు. అదేవిధంగా గ్రూప్ కేటగిరిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఈ ప్రాజెక్టు జనవరి 18 నుంచి 23 వరకు హైదరాబాద్‌లోని ది గౌద్యం స్కూల్,కొల్లూరు,ఆర్‌సి పురం పరిధిలో నిర్వహించే సౌత్ ఇండియా సైన్స్ ఫెస్టివల్‌కు కూడా ఎంపికైంది. వడ్నాల రేష్మ రూపొందించిన స్మార్ట్ గ్లౌజ్ ప్రాజెక్టు పక్షవాతానికి గురై మాట్లాడలేని వారు,పుట్టుకతో మూగవారిగా ఉన్న వారు,ఇతర కారణాలతో మాట్లాడలేని పరిస్థితిలో ఉన్న వ్యక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. చేతికి ధరించే గ్లౌజ్‌కు వివిధ రకాల సెన్సార్లను అమర్చి ఈ పరికరాన్ని రూపొందించారు. బొటనవేలుకు అమర్చిన సెన్సార్ ప్రధాన సెన్సార్‌గా పనిచేస్తూ,మిగతా నాలుగు వేళ్లకు అమర్చిన సెన్సార్లతో అనుసంధానమై వివిధ అవసరాలకు సంబంధించిన సందేశాలను మానిటర్‌పై ప్రదర్శించడంతో పాటు లౌడ్ స్పీకర్ ద్వారా వినిపిస్తుంది. అంతేకాకుండా అవసరమైన సందేశాన్ని సంబంధిత వ్యక్తులకు వారి లొకేషన్‌తో సహా మెసేజ్ రూపంలో పంపే సౌకర్యం ఉంది. రూపొందించిన సాఫ్ట్‌వేర్‌లో పేషెంట్ పూర్తి వివరాలు నమోదు చేయడంతో హెల్త్ రిపోర్టు,ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలపై సమాచారం అందుతుంది. ఈ స్మార్ట్ గ్లౌజ్‌ను ఇంటెన్సివ్ కేర్ యూనిట్లలో కూడా వినియోగించవచ్చు. ఐసీయూలో ఉన్న పేషెంట్ల అవసరాలను నర్సులకు సకాలంలో తెలియజేసే విధంగా ఇది సహాయపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ విధంగా ఈ ప్రాజెక్టు ఇంట్లో మాట్లాడలేని పేషెంట్లతో పాటు హాస్పిటళ్లలో కూడా ఉపయోగించేందుకు అనుకూలంగా ఉంటుంది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ప్రేమలత,గ్రామ సర్పంచ్ మామిడి రాజు,ఉపసర్పంచ్ మూగు నాగరాజు,వార్డ్ సభ్యులు,అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కూనబోయిన వినోద్,సభ్యులు,ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు విద్యార్థినిని మరియు గైడ్ టీచర్‌ను అభినందించారు.





## నూతన పాలక వర్గానికి ఘన సన్మానం..



**ఇల్లంతకుంట,జనవరి 10 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శనివారం గొల్ల,కుర్మ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మామడి రాజు,వార్డు సభ్యులు దయ్యాల శ్రీలత-మహేష్,రేగుల కార్తీక్,ఎర్రోజు దీపిక -రవితేజ,మామిడి సుశీల,మామిడి శ్రీను,కొట్టె ప్రమీల-వెంకన్న,అంతటి శ్రీకాంత్,కూనబోయిన ఎల్లవ్వ-దేవయ్య,కూనబోయిన రఘు లను శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు మాట్లాడుతూ,ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉంటానని,గొల్ల,కుర్మ సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల,కుర్మ సంఘం అధ్యక్షుడు బైరి బాలయ్య,గౌరవ అధ్యక్షుడు ఒగ్గు నర్సయ్య,ఉపాధ్యక్షులు మ్యాకల ఐలయ్య,ఎగుర్ల శ్యామ్,చెలిమిల్ల శ్రీనివాస్,కోశాధికారి ఎగుర్ల శ్రీనివాస్,సహాయ కార్యదర్శి బైరి కనుకయ్య,గొల్ల కుర్మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెలెస్టియల్ హై స్కూల్లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



**రాజన్న సిరిసిల్ల, మన వార్త జనవరి 10** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అశోక్‌నగర్‌లో ఉన్న సెలెస్టియల్ హై స్కూల్లో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. నిఈ వేడుకల్లో సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొని తెలంగాణలోని వివిధ సంప్రదాయ వృత్తులను ప్రతిబింబించేలా గౌడ, పద్మశాలి, కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, దర్జీ, మేర, గంగపుత్ర, ముదిరాజ్, మున్నూరు కాపు, మేదరి, ఎరుకల, కోయ, లంబాడి, శివపార్వతులు, శివసత్తులు, ఒగ్గు కళాకారులు, గోదాదేవి, హరిదాసు తదితర వేషధారణలతో అలరించారు. ఆయా వృత్తులకు సంబంధించిన పనులను ప్రత్యక్షంగా ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బుర్ర రాధకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, సంక్రాంతి వంటి పండుగలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని అన్నారు. విద్యార్థుల్లో పండుగల పట్ల, సంప్రదాయ వృత్తుల పట్ల అవగాహన పెంచాలనే ఉద్దేశంతో పాఠశాల ఆవరణలో గ్రామీణ వాతావరణాన్ని సృష్టించి భోగి మంటలు, బొమ్మల కొలువు, భోగి పళ్ళ కార్యక్రమాలను నిర్వహించామని తెలిపారు. నిఅలాగే కోడిపుంజులతో కోడిపందాలు, పతంగుల ఎగురవేత, రైతన్నల వేషధారణలో వరిలో నాట్లు వంటి కార్యక్రమాలు నిర్వహించి రైతుల కష్టాన్ని విద్యార్థులకు తెలియజేశామని చెప్పారు. రోజంతా పాఠశాల ఆవరణ మొత్తం పల్లె పండుగ వాతావరణంతో సందడిగా మారిందన్నారు. నిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ ఇందిర, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

## క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతాయి

**-క్రీడలు ద్వారా ఒత్తిడి తగ్గించి ఉత్సాహం నింపుతాయి...**

**-రూరల్ సీఐ డీ మధు...**



**మధిర,జనవరి10( మన వార్త)** మధిర మండలం దెందుకూరు గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్ మానసిక ఒత్తిడిని తగ్గించడంలో క్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని రూరల్ సీఐ,డి మధు, అన్నారు. గుర్రం సత్యం వారి ప్రాంగణంలో శనివారం రోజున క్రికెట్ టోర్నమెంట్ ,సంక్రాంతి పండుగ ఈ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడా వేడుకలకు ముఖ్య అతిథిగా రూరల్ సిఐ డి మధుప్రారంభించారు. అనంతరం క్రీడాకారులను రూరల్ సిఐ డి మధు పరిచయం చేసుకొని, పోటిలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రూరల్ సీఐ డి మధు మాట్లాడుతూ,క్రీడలతో క్రమశిక్షణ, మానసిక ఉల్లాసం కలుగుతాయన్నారు. శారీరక ఎదుగుదలకు దోహదపడే క్రీడలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందని తెలిపారు. క్రీడలు సమన్వయం, క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, స్ఫూర్తి,పోటీతత్వం,సమన్వయ ఆకర్షణీయంగా ఉందని,.క్రీడల్లో గెలుపోటములు సహజమే అయినా,క్రీడాస్ఫూర్తితో పాల్గొనడమే నిజమైన విజయం అని ఆయన స్పష్టం చేశారు బాధ్యతలతో పాటు క్రీడలపై కూడా ఆసక్తి చూపుతూ ఉత్సాహంగా పాల్గొనడం హర్షణీ

## అల్టిట్యూడ్ పాఠశాలలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ఎల్కతుర్తి, జనవరి10 మన వార్త ప్రతినిధి** అల్టిట్యూడ్ పాఠశాలలో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం అంతా పచ్చని తోరణాలు, రంగురంగుల అలంకరణలతో తెలుగుదనం పొలికపోయేలా పండుగ వాతావరణం నెలకొంది. నివిద్యార్థులు కొత్త బట్టలు ధరించి ఆటపాటలతో సందడి చేశారు. ఉపాధ్యాయులు పిల్లలకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించగా, విద్యార్థులు కైట్లు తెచ్చుకొని ఆనందంగా ఆటలాడారు. నిఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి అందరినీ ఆకట్టుకున్నారు. ముగ్గుల పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. నిపాఠశాల కరస్పాండెంట్ పుష్కారి కార్తీక్ రావు మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు తెలియజేయాలనే ఉద్దేశంతో సంక్రాంతి వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. సంక్రాంతి పండుగ గొప్పతనం, ఎందుకు జరుపుకుంటారు, ఎలా జరుపుకుంటారు అనే విషయాలను విద్యార్థులకు వివరించారు. నిఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, సరిత, ప్రీ ఫైనల్ ఇంచార్జ్ లావణ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు కర్రె తిరుపతి, ఆశా బేగం, సురేష్, మమత, కవిత, గీత, శ్రావణి, స్వప్న, అనూష, శ్వేత, రమ్య తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమ్మక్క జాతర పనులను పరిశీలించిన మంకని పద్మ చేరాలు



**ఎల్కతుర్తి జనవరి 10 మనవార్త ప్రతినిధి** మండల కేంద్రంలోని దామెర గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర స్థలాన్ని పరిశీలించిన గ్రామ సర్పంచ్ పద్మ చేరాలు. శనివారం దామర గ్రామంలో జరిగే సమ్మక్క జాతర పనులను ప్రారంభించి స్థలాన్ని పరిశీలించినట్లు జాతర కమిటీ సభ్యులు తెలిపారు. గత 25 సంవత్సరాలుగా దామెర గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర జరుగుతున్నట్టు సభ్యులు పేర్కొన్నారు. జాతరకు ప్రత్యేక సుమారు పదివేల మంది భక్తులు వస్తున్నారని ఈసారి కూడా భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డబోయిన సంపత్ సాతూరి శంకర్, గొర్రె కుమారస్వామి, ఎడ్ల చంద్రారెడ్డి, రెడ్డబోయిన బిక్షపతి, కడారి ఎల్ల స్వామి, దూడపాక నాగేష్, చిర్రా చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

## అడవుల సంరక్షణతో మానవాళి మనుగడ సాధ్యం



**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** అడవుల సంరక్షణతోనే మానవాళి మనుగడ సాధ్యపడుతుందని గజ్వేల్ అటవీ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు. అడవుల సంరక్షణపై శనివారం కోమటి బండతో పాటు వివిధ గ్రామాలలో అవగాహన సదస్సులు నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణపై యువత, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండడంతో పాటు వాటి సంరక్షణ కోసం తమకు సహకరించాలని కోరారు. ముఖ్యంగా వివిధ కారణాలతో అడవులకు నిప్పు పెడుతుండగా, అది ఎంత మాత్రం శ్రేయస్కరం కాదని హెచ్చరిస్తూ అడవుల్లో నివసించే జంతుజాలం, పశుపక్షాదులు, క్రిమి కీటకాదులు మృత్యువాత పడనున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అడవుల్లో సంఘవిద్రశక్తుల కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని చెప్పారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని మెరుగైన వాతావరణం కోసం పర్యావరణాన్ని కాపాడుకుందామని, సంక్రాంతి పండగ సందర్భంగా కైట్ పండుగలో నిషేధిత మాశీజా వినియోగించొద్దని స్పష్టం చేశారు. ముఖ్యంగా అడవుల్లో మంటలు వ్యాపించకుండా ఫైర్ లైన్లు ఏర్పాటు చేస్తుండగా, అగ్ని ప్రమాదాలపై సమాచారం ఇవ్వాలని అన్నారు. అటవీ ప్రాంతాలపై అటవీ అధికారుల నిరంతర నిఘా కొనసాగుతుందని తెలిపారు. అటవీ నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఆడువులను సంరక్షిస్తూ పెంపుదలకు సహకరించాలని పేర్కొన్నారు. అయితే అడవుల సమీప గ్రామాల ప్రజలు చెత్తాచెదారానికి నిప్పు పెట్టొద్దని, బీడీలు, సిగరెట్లు ఆర్పకుండా అడవుల్లో వేయొద్దని వివరించారు.



## మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి కాలువకు నీటి విడుదల...

**-పొత్తూరు కందికట్కూర్ రైతులకు సాగునీటి ప్రయోజనం...**

**ఇల్లంతకుంట,జనవరి 10 (మన వార్త ప్రతినిధి):**ఇల్లంతకుంట మండలంలోని పొత్తూరు,కందికట్కూర్ గ్రామాల రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి కాలువకు నీటిని విడుదల చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొమిటి భాస్కర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కందికట్కూర్□పొత్తూరు గ్రామాల రైతులు ఎదుర్కొంటున్న సాగునీటి ఇబ్బందుల నేపథ్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఎస్సారెస్పీ అధికారులు మిడ్ మానేరు రిజర్వాయర్ స్పిల్వే రేడియల్ గేట్లను ఎత్తి 250 క్యూసెక్కుల నీటిని కాలువకు విడుదల చేశారని వివరించారు.నీటి విడుదలతో కాలువ ఆయకట్టు పరిధిలోని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఇదిలా ఉండగా,ఈ నీటి విడుదలతో చొప్పదండి నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ ప్రాంత రైతులకు కూడా సాగునీటి ప్రయోజనం చేకూరుతుందని కొమిటి భాస్కర్ రెడ్డి పేర్కొన్నారు.

## భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన

**-ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్, మరియు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు...**
**-బంధనల, గురించి అవగాహన కల్పించిన...**
**-గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ యం. మురళి...**

**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా ప్రజ్ఞాపూర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లకు మరియు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలు



రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. గజ్వేల్ పట్టణంలో మరియు ప్రజ్ఞాపూర్ చౌరస్తాలలో ఇష్టం వచ్చినట్లు ఆటోలు పార్కు చేయవద్దని తెలిపారు. ప్రతి ఒక్కరూ విధిగా యూనిఫామ్ ధరించాలని తెలిపారు. ఆటోలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని ఏదైనా ప్రమాదం జరిగితే ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. డీజే బాక్సులు పెట్టి ప్రయాణికులను ఇబ్బంది పెట్టవద్దని హెచ్చరించారు నిఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా లేకుండా ఆటోలు నడపవద్దని సూచించారు. నిప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని సూచించారు. ఆటోలు పార్కింగ్ ప్రదేశంలో పార్కు చేయాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కు చేయవద్దని తెలిపారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ ఆటోలు నడపవద్దని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణతో ఆటోను నడిపి మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు.నిఆటోలో ఎక్కే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఆటో డ్రైవర్ క్రమశిక్షణ మర్యాదతో మాట్లాడి ప్రయాణికుల మన్ననలు పొందాలని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడిపే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## చైనా మాంజా వినియోగం నిషిద్ధం వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు

**-గజ్వేల్ ఇన్స్పెక్టర్, రవికుమార్....**

**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని



రవికుమార్ గజ్వేల్ ఇన్స్పెక్టర్ గారు తెలియజేశారు చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని సిపి పేర్కొన్నారు.నిఈ సందర్భంగా సిపి గారి ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వర్తిస్తున్నము అని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.నిజిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. నిజిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.నిరవికుమార్ ఇన్స్పెక్టర్, గజ్వేల్ టౌన్నిసిద్దిపేట పోలీస్ కమిషనర్

## ఇన్స్పైర్ మనక్ పోటీల్లో జాతీయస్థాయికి ఎన్నికైన దామరకుంట విద్యార్థి బి. సింధుజ

**సిద్దిపేట జిల్లా, జనవరి 10, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మార్కుక్ మండల్ ఇన్స్పైర్ మనక్ పోటీల్లో జాతీయస్థాయికి ఎన్నికైన దామరకుంట విద్యార్థిని బి సింధుజనిగత మూడు రోజులుగా(



జనవరి 7 నుండి 9)కామారెడ్డి జిల్లా కేంద్రం లో గల విద్యానికేతన్ పాఠశాలలో ఇన్స్పైర్ మనక్ అవార్డ్స్ 53వ రాజేశ్వరి,రాజ్య స్తరియా బాల వైజ్ఞానిక ప్రదర్శనలో భాగంగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దామరకుంట మర్కుక్ మండల, సిద్దిపేట జిల్లా నుండి పదవతరగతి విద్యార్థిని బి సింధుజ , గైడ్ టీచర్ మార్గదర్శకత్వంలో తయారు చేసిన పెస్టిసైడ్ లను పిచికారి చేసే యంత్రంతో పాటుగా యూరియాను రెండు వైపులా అతి సులభంగా వేసే , ఎటువంటి విద్యుత్ శక్తి గాని , బ్యాటరీలు కానీ అవసరం లేకుండా కేవలం కేవలం ట్రాలీను నెట్టడం ద్వారా "చక్రశీ ఇరుసు సూత్రం" ఆధారం గా పనిచేసే , వీల్ ఫెస్టిసైడ్స్ స్ప్రియర్ పనిచేస్తుంది .దీనికి తోడుగా నట్ అండ్ బోల్ట్ సిస్టం ద్వారా రైతుకు తన పని అవసరానికి తగ్గట్టుగా మేము తయారు చేసిన పనిముట్లను అమర్చుకోవచ్చు అవి కలుపు తీసే యంత్రం, మెత్తని సాలు ల మధ్య దున్నే పరికరం, గడ్డి కోసే యంత్రము ఇలా ఒకే పరికరం ద్వారా 11 రకాల పనులను రైతులు స్వతగా ఒక్కరే , స్త్రీ గాని పురుషులు గాని అతి సులభంగా చేసుకునే పరికరంను స అద్భుతంగా ప్రదర్శించి జాతీయస్థాయికి ఎన్నికైన సందర్భంగా స్థానిక శాసనమండలి అంజి రెడ్డి, చేతుల మీదుగా ప్రశంసా పత్రమును మెమొంటోను అందుకున్న సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు , మండల విద్యాధికారి ఏ, వెంకట రాములు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పి బాల్ రెడ్డి, ఇతర ఉపాధ్యాయ బృందఓ, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ , విద్యార్థి సింధూజ ను గైడ్ టీచర్ వై చిన్న బ్రహ్మయ్య, భౌతిక శాస్త్రమును అభినందనలు తెలియపరిచారు.

## ఎమ్మెల్యే కవ్వంపల్లికి ఘన స్వాగతం పలికిన

**బెజ్జంకి మండలం కాంగ్రెస్ శ్రేణులు**

**బెజ్జంకి, జనవరి 10( మన వార్త ప్రతినిధి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని బెజ్జంకి క్రాస్ వద్ద మానకొండూరు నియోజకవర్గ





ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సి విభాగం అధ్యక్షులుగా ఎన్నికై మానకొండూర్ నియోజకవర్గానికి మొట్ట మొదటిసారిగా విచ్చేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కి బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ శ్రేణులు ఎమ్మెల్యేకి ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపి గజమాలతో సత్కరించారు.అనంతరం బెజ్జంకి క్రాస్ నుండి కరీంనగర్ వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చేర్మెన్ పులికృష్ణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, బెజ్జంకి మండలం, ఇల్లంతకుంట మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వీరాపూర్ గ్రామంలో ముందస్తుగా ఘనంగా సంక్రాంతి సంబరాలు

**-రంగు రంగు ముగ్గులతో కళకళలాడిన వీరాపూర్ గ్రామం...**

**బెజ్జంకి, జనవరి 10( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని విరాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగను



పురస్కరించుకొని గ్రామంలోని మహిళలు ముగ్గులు వేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ చిలుముల సతీష్ మాట్లాడుతూ ఈ యొక్క కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని ముగ్గులు వేసిన ప్రతి ఒక ఆడపడుచుకు ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపి, సంక్రాంతి పండుగ మన సంస్కృతి సాంప్రదాయలను కాపాడే వేదికలను, మహిళల్లో ఉన్న కళ నైపుణ్యాన్ని వెలికి తీయడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతోగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ యొక్క పోటీల్లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వీరాపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా వినియోగం నిషిద్ధం వాడినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవు



**-పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 10, మన వార్త ప్రతినిధి** ప్రజల ప్రాణ రక్షణను దృష్టిలో ఉంచుకుని, ప్రమాదాలకు కారణమవుతున్న చైనా మాంజా (నైలాన్ దారాలు) వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించిందని పోలీస్ కమిషనర్ ఎస్ రష్మీ పెరుమాళ్, ఐపిఎస్ తెలియజేశారు.చైనా మాంజా కారణంగా ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, పక్షులు తీవ్రంగా గాయపడటంతో పాటు ప్రాణ నష్టం సంభవించిన ఘటనలు చోటుచేసుకున్నాయని సిపి పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపి ఆదేశాల మేరకు జిల్లాలో చైనా మాంజా నిల్వలపై దాడులు నిర్వర్తిస్తున్నము అని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించి చైనా మాంజాను వాడినా లేదా అమ్మినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించి, తమ పిల్లలను చైనా మాంజా వినియోగానికి దూరంగా ఉండేలా ఉంచాలని సూచించారు. నిబంధనలు పాటిస్తూ, చైనా మాంజా వల్ల కలిగే ప్రమాదాల నుండి ప్రాణ భద్రతకు సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా నిషేధిత చైనా మాంజా వినియోగించినట్లు సమాచారం ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం అందించిన వాళ్ల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**-మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్...**

**సిద్దిపేట జిల్లా జనవరి 10, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన లెంకలి ముత్యాలు, గుండెపోటుతో మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్,సర్పంచ్ దుబ్బాసి బాలకిషన్,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్,ఉప సర్పంచ్ జట్టు సుధాకర్, శనివారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. రాజేష్ గౌడ్,చెక్కల రాములు వార్డు సభ్యులు చిన్నబోయిన మల్లేష్,మ్యాకల శ్రీనివాస్,దండు కరుణాకర్,చెక్కల స్వామి,దేగల ప్రభాకర్,కుమ్మరి కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో ఘనంగా మైనంపల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు

**-మహంకాళి ఆలయానికి 10,000 విరాళం అందజేసిన ఉప్పల ప్రవీణ్...**

**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** మైనంపల్లి హనుమంతరావు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని



టిపిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు శనివారం మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా సిద్దిపేట జిల్లా గజ్వేల్ శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయానికి 10 000 రూపాయలు విరాళం అందజేసిన కాంగ్రెస్ యువ నాయకుడు ఉప్పల ప్రవీణ్ అనంతరం మహంకాళి మాత ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి, మైనంపల్లి ఆయురారోగ్యాలు, ప్రజాసేవలో మరింత పురోగతి సాధించాలని అమ్మవారి ఆశీస్సులు కోరారు ఈ సందర్భంగా టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సంప్రదాయాలకు ఎల్లప్పుడూ గౌరవం ఇస్తుందని అన్నారు. మైనంపల్లి జన్మదినాన్ని ఆలయంలో ప్రత్యేక పూజలతో జరుపుకోవడం శుభప్రదమని, ఆయనకు మరింత బలం, ఆశీర్వాదం లభిస్తుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఇండిష్ మిలెట్స్ హోటల్ ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు అంక్షారెడ్డి



**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో కెనరా బ్యాంక్ వెళ్ళే దారిలో మెయిన్ రోడ్డు లో నూతనంగా ఏర్పాటు చేసిన ఇండిష్ మిలెట్స్ హోటల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన డిసిసి అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రస్తుత ఉరుకుల పరుగుల జీవితంలో ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, చిరుధాన్యాలతో చేసిన ఆహారం తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుందని పేర్కొన్నారు. యువత ఇటువంటి వినూత్నమైన మరియు ఆరోగ్యకరమైన వ్యాపార రంగాల్లోకి రావడం అభినందనీయమని కొనియాడారు,అనంతరం హోటల్ యాజమాన్యం శ్రీధర్ రెడ్డి,ప్రదీప్ మాట్లాడుతూ మిల్లెట్స్ టిఫిన్ సెంటర్ లో రాగులు, జొన్నలు, సజ్జలు మరియు ఇతర చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల అల్పాహారాలు మరియు భోజన సదుపాయాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సమీర్,జంగం రమేష్ గౌడ్, గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాములు గౌడ్,హోటల్ యాజమాన్యం, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో మైనంపల్లి హన్మంతరావు జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జనవరి 10 మన వార్త ప్రతినిధి** మెదక్ జిల్లా ముద్దుబిడ్డ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు జన్మదినం సందర్భంగా సిద్ధిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం వర్గల్ మండల్ మల్లారెడ్డిపల్లి గ్రామంలో కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టి పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి,సిద్ధిపేట జిల్లా మైనారిటీ నాయకులు ఇక్బాల్ ,జానీ,మాదారం ఉపసర్పంచ్ సాయికుమార్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జనార్దన్ రెడ్డి,పిట్లకృష్ణ,మహేష్,యువజన కాంగ్రెస్ నాయకులు నేత నాగరాజు,సల్మాన్,మహబూబ్,నందకుమార్,కరుణాకర్ రెడ్డి,ప్రభుదాస్,నరేష్,కార్తీక్,వెంకటేష్,వంశీ,భాస్కర్,ప్రశాంత్,స్వామి,శ్రీకాంత్,సతీష్,రాజు తదితరులు పాల్గొన్నారు

## అట్టహాసంగా 3వ పటేల్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ రెండవ రోజు ప్రారంభం...

**-మూడు రోజులుజరగనున్న మ్యాచ్ లునిఉత్సాహంగా పాల్గొన్న పటేల్ యువత....**

**వేములవాడ,జనవరి 10 (మన వార్త)** రాష్ట్ర వ్యాప్త పటేల్ క్రికెట్ 3వ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్.నిమున్నూరు కాపు జర్నలిస్టు పోరం రాష్ట అధ్యక్షులు .పటేల్ యూత్ ఫోర్స్ ఫౌండర్ కొత్త లక్ష్మణ్ పటేల్ నినిరాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో హట్టహాసంగా రెండవ రోజు కొన్నసాగుచుండెను.నిఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నితెలంగాణ మున్నూరు కాపు పటేల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిడాక్టర్ కొండ దేవయ్య పటేల్. నిహాజరయ్యి క్రికెట్ మ్యాచ్ లు ప్రారంభించారు.ఈ సందర్భంగా కొత్త లక్ష్మణ్ పటేల్



మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు సామాజిక వర్గాన్ని ఒక్క తాటిపైకి చేర్చుట కోసం ప్రతి సంవత్సరం క్రికెట్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నినిర్వహిస్తున్నాం అని తెలిపారు. నిదాదాపు రాష్ట్ర వ్యాప్తంగా 50 టీంలు నమోదు చేసుకున్నారని తెలిపారు. నికావున యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నిగెలుపొందిన విజేతలకు మూడవ రోజున బహుమతి ప్రదానం అందిస్తున్నట్లు తెలిపారు.నినిమున్నూరు కాపు పటేల్ సంఘం నిరాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య మాట్లాడుతూ నిరాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపు సోదరులను ఒక్కతాటిపైకి తేవడానికి వివిధ కార్యక్రమాలు చేపడుతున్నామని, నిపటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ లు నిర్వహించడం వల్ల యువతలో చైతన్యం వస్తుందని తెలిపారు.నిగెలుపొందిన జట్లకు ప్రథమ,ద్వితీయ బహుమతులను పలువురు ముఖ్య అతిథులు అందజేయనున్నారన్నారు.నిఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక ప్రెసిడెంట్ పొలాస నరేందర్, పోన్నెట్టి శంకర్ జిల్లా మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి, డాక్టర్ బందారి రాజ్ కుమార్ మెడికల్ అసోసియేషన్ నాయకులు, ఇప్పాపూల అజయ్ మాజీ కౌన్సిలర్ , కొండ కనకయ్య మారం కుమార్ మాజీ కౌన్సిలర్ మున్నూరు కాపు సత్రం డైరెక్టర్ కూరగాయల్ మల్లేశం,తడగొండ మాజీ సర్పంచ్ చందం రమేష్, సంపత్ కుమార్,మడ్లపెల్లి శ్రీనివాస్,మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నివేల్పుల శ్రీనివాస్, రాచమల్ల సుగునాకర్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ జెండా ప్రతి ఇంటి పై రెపరెపలాడాలి



**మధిర, జనవరి10(మనవార్త):** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మధిర పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ఆధ్వర్యంలోకాంగ్రెస్ పార్టీ జెండా కార్యక్రమం గురించి గ్రామ శాఖ అధ్యక్షులకు, సర్పంచ్ కు తెలియజేయడమైనది జరిగింది. ఈ కార్యక్రమానికి ఇంచార్జీలు ప్రభావతి రెడ్డి, తలపురెడ్డి నాగిరెడ్డి, పల్లెపాటి కృష్ణ, జంగం రమేష్ పాల్గొని ఈ నెల26 నుంచి 30 వరకు ఈ కార్యక్రమాన్ని పల్లెలలో ప్రతి ఇంటి మీద కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని, కాంగ్రెస్ పార్టీ చేసిన పనులను గ్రామ ప్రజలకు వివరించాలని, కాంగ్రెస్ పార్టీ నీ ఇంకా భలోపేతం చేయాలని శ్రేణులకి పిలుపు నిచ్చారు.నినిఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, నిడమనూరు వంశీకృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్, గ్రామ సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు

## అన్నదాన సత్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆలయ ఈవో రమాదేవి భోజన నాణ్యతపై ఆరా...



**వేములవాడ జనవరి 10 (మన వార్త)** ప్రముఖ పుణ్యక్షేత్రం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదాన సత్రాన్ని ఆలయ కార్యనిర్వాహణాధికారి (ఈవో) రమాదేవి శనివారం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా భక్తులకు వడ్డిస్తున్న భోజనం నాణ్యతను, రుచిని ఆమె స్వయంగా తనిఖీ చేశారు. అన్నదాన సత్రానికి వచ్చే భక్తులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వసతులు, భోజనం రుచి మరియు పరిశుభ్రతపై ఆరా తీశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, అన్నదాన ప్రసాదం నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. వంటశాల మరియు భోజన శాల పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతిరోజూ వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరిస్తున్న నేపథ్యంలో, సిబ్బంది అప్రమత్తంగా ఉండి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు పూజిత, సీనియర్ అసిస్టెంట్ భాస్కర్, కూరగాయల శ్రీనివాస్‌తో పాటు ఇతర ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## గ్రామంలో ఎక్కడ కూడా చైనా మాంజా ను అమ్మకూడదు



**-దీనిని ఉల్లంఘించిన వాళ్లపై కఠిన చర్యలు తప్పవు...**

**-మర్కుక్ మండల్ ఎస్ఐ దామోదర్...**

**సిద్దిపేట జిల్లా, జనవరి 10, మన వార్త ప్రతినిధి** గ్రామంలో ఎక్కడ కూడా చైనా మాంజా ను అమ్మకూడదు, విలేజ్ పరిధిలో ఉన్నటువంట కిరాణా షాపులో ఎక్కడ కూడా చైనా మాంజాను అమ్మకూడదు & కొన కూడదు దీన్ని ఉల్లంఘించిన వాళ్ల పైనిచట్టరీత్యా చర్య తీసుకోబడును,ఎవరైనా చైనా మాంజా అమ్మినట్టు సమాచారం ఉన్నచొ పోలీస్ స్టేషన్ చీశీ. 8712667341కి ఫోన్ చేసి తెలుపగలరు మీ వివరాలు గోప్యంగా ఉంచబడుతాయి .

## మేడారం జాతరలో నేతకాని వర్గానికి న్యాయం చేయాలి..

**- పాలక మండలిలో ప్రాతినిధ్యం..**

**-సారె చీరను అధికారికంగా స్వీకరించాలి సమతా సైనిక్ దళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్...**

**వెంకటాపురం. జనవరి 10: ( మన వార్త ప్రతినిధి ).** తెలంగాణ కుంభమేళాగా ఖ్యాతి పొందిన మేడారం సమ్మక్క సారక్క మహా జాతరలో ఏజెన్సీ ప్రాంతాల్లో తరతరాలుగా నివసిస్తున్న నేతకాని సామాజిక వర్గానికి సముచిత స్థానం కల్పించాలని సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. మార్షల్ దుర్గం నగేష్ డిమాండ్ చేశారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రభుత్వాన్ని ఈ మేరకు కోరారు. ఆదివాసులతో కలిసి జీవిస్తున్న తమ వర్గాన్ని పూర్తిగా విస్మరించడం తీవ్ర అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రక వారసత్వాన్ని గుర్తుంచుకోవాలి కాకతీయుల కాలం నుంచి ఏజెన్సీ, రిజర్వ్ ప్రాంతాల్లో నివసిస్తూ ఆదివాసి గ్రామాల నిర్మాణంలో నేతకాని సామాజిక వర్గం కీలక పాత్ర పోషించిందని డా. నగేష్ గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా సమ్మక్క–సారక్కలు చేసిన పోరాటంలోనూ తమ వర్గం భాగస్వామి అయిందని తెలిపారు. వెంకటాపురం మండలం అడవిరంగాపూర్ ప్రాంతానికి చెందిన పసులవారి వంశస్తులైన ఈ వర్గం అమ్మవార్లకు సారె చీర సమర్పించే సంప్రదాయాన్ని కొనసాగించిందని, ఆ చారిత్రక ఆచారాన్ని పక్కనపెట్టడం బాధాకరమని పేర్కొన్నారు. రాజకీయ ప్రాతినిధ్యం ఎక్కడ? దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న చరిత్ర ఉన్నప్పటికీ, 1/70 చట్టాన్ని బూచిగా చూపి తమ వర్గాన్ని రిజర్వేషన్లు, రాజకీయ ప్రాతినిధ్యం నుంచి దూరం చేస్తున్నారని ఆయన విమర్శించారు. "ఓట్లు వేయించుకునే నాయకులు అధికారంలోకి వచ్చాక అసెంబ్లీలో మా సమస్యలపై మాట్లాడరు. ఈ నేలల్లో పుట్టి పెరిగిన మాకు హక్కులు కల్పించకపోవడం ప్రభుత్వాల వైఫల్యమే" అని దుయ్యబట్టారు. ప్రభుత్వానికి



స్పష్టమైన డిమాండ్లు నేతకాని సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయాన్ని తక్షణమే సరిదిద్దాలని కోరుతూ డా. నగేష్ ఈ డిమాండ్లు చేశారు: మేడారం జాతర పాలక మండలిలో నేతకాని వర్గానికి తగిన ప్రాతినిధ్యం కల్పించాలి. పూర్వ సంప్రదాయం ప్రకారం సమర్పించే సారె చీరను ప్రభుత్వం అధికారికంగా స్వీకరించాలి. ఏజెన్సీ ప్రాంతాల్లో తమ సామాజిక వర్గ హక్కులను పరిరక్షించాలి. ఈ డిమాండ్లను పట్టించుకోని పక్షంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని డా. మార్షల్ దుర్గం నగేష్ కోరారు.

## కోతులనడుమలో విద్యుత్ శాఖ ప్రజా బాట




**ఎల్కతుర్తి జనవరి 10 మన వార్త ప్రతినిధి** హనుమకొండ జిల్లా, ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామంలో ఏడి వంశీకృష్ణ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏడి వంశీకృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడైనా లూజ్ లైన్ కనెక్షన్లు ఉంటే వెంటనే సరిచేస్తామని, అలాగే ప్రమాదకర స్థితిలో ఉన్న ఇనుప విద్యుత్ పోలులను తొలగించి ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈ సుధాకర్‌తో పాటు విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్తులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు

## చైనా మాంజ దుకాణం పై సిద్దిపేట వన్ టౌన్ పోలీసుల దాడి..




**సిద్దిపేట జిల్లా, జనవరి 10, మన వార్త ప్రతినిధి** సంక్రాంతి పండుగ వేళ ప్రభుత్వం నిషేధించిన ప్రమాదకరమైన చైనీస్ మాంజాను విక్రయిస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక దుకాణంపై పోలీసులు దాడి నిర్వహించారు.తనిఖీల్లో భాగంగా సుమారు 35 చైనీస్ మాంజా రోల్స్ (గల్లాలు) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న సిద్దిపేట పట్టణానికి చెందిన ముగ్గురు వ్యక్తులు (ముద్దాయిలను) 1) ఆగమాలు రాజేష్ ఏ చింటూ , 2) మహేశ్వరం నాగరాజు, 3) సుతారీ శేఖర్, పై వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు.పక్షులకు, జంతువులకు వాహనదారుల ప్రాణాలకు ముప్పు కలిగించే చైనీస్ మాంజాను విక్రయించినా లేదా వాడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని, పర్యావరణానికి ప్రాణాలకు హాని కలిగించని సాధారణ దారాన్ని మాత్రమే వాడాలని సిద్దిపేట వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వాసుదేవరావు తెలియజేశారు.

## తెలుగు పండుగలలో ముఖ్య పండుగ మకర సంక్రాంతి

**-పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు...**



**మందమర్రి, జనవరి 10 (మన వార్త ప్రతినిధి):** తెలుగు పండుగలలో ముఖ్యమైన పండుగ మకర సంక్రాంతి పండుగ అని శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ ఎం రమేష్ తెలిపారు. శనివారం మకర సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి విశిష్టతను తెలియజేసేలా కొత్తబియ్యంతో పరమాన్నం వండి, బొమ్మలకొలువు ఏర్పాటు చేసి, భోగి మంటలు వేసి, విద్యార్థులు భోగి పళ్ళు పోసి ఘనంగా సంబరాలు నిర్వహించారు. విద్యార్థులు హరిదాసుల వేషధారణ అందరిని ఆకర్షించింది. విద్యార్థిని, విద్యార్థులు గాలిపటాలను ఎగరవేసి తమ సంతోషాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రవి, ప్రైమరీ, ప్రీ ప్రైమరీ ఇంచార్జిలు నూకల సునీత, తిరుమల, ప్రీ ప్రైమరి ఉపాధ్యాయులు, విద్యార్థులు, నితదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు యువతలోని నైపుణ్యాలను వెలికితీస్తాయి



**-ఎస్సై హిమబిందు...**

**శ్రీరంగాపురం జనవరి 10 (మన వార్త ప్రతినిధి)** శ్రీరంగాపురం మండల కేంద్రంలో శ్రీరంగాపురం క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్పిఎల్ 15 ప్రారంభం చేసినట్లు ఆర్గనైజర్స్ తెలిపారు. ముఖ్య అతిథులుగా విచ్చేసిన మండల ఎస్సై హిమబిందు మాట్లాడుతూ క్రీడలు యువతలో నైపుణ్యాలను వెలికి తీస్తాయని,సామరస్యంగా క్రీడా స్ఫూర్తిని పాటిస్తూ యువత క్రీడల్లో రాణించాలని వారు తెలిపారు.అనంతరం యువకులతో కలిసి ముఖ్య అతిథులు కాసేపు ఆహ్లాదంగా క్రికెట్ ఆడడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మద్దిలేటి,పిఏసిఎస్ చైర్మన్ జగన్నాథం నాయుడు,ఉప సర్పంచ్ ఖాజ,టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్,గ్రామస్తులు రామచంద్రయ్య,చుక్క రాములు,బహుజన రమేష్,స్పాన్సర్స్ గుంటి వెంకటేష్ సాగర్,సంపత్ నాయుడు,నుస్రత్,సురేష్,ఆర్గనైజర్స్ సలావుద్దీన్,వసంతపురం రాజు,రాఘవేంద్ర,సతీష్,గంగాధర్,మారుతి నందన్,శివరాజ్,బోల్లెద్దుల కిట్టు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.

## నూతన రెస్టారెంట్ ను ప్రారంభించిన ములుగు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి



**ములుగు జనవరి 10 మానవార్త** నూతన పివిర్ హోటల్ ( ఫ్యామిలీ రెస్టారెంట్ ) ను నిప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో నూతన పివిర్ హోటల్ ( ఫ్యామిలీరెస్టారెంట్ ) నిఏర్పాటు చేశారు. ఈ నూతన పివిర్ హోటల్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మన జిల్లాలో తయారైన గొల్లబామ చీరల వలన జిల్లాకు మంచి గుర్తింపు..



**–అక్బర్ పేట భూం పల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కే,హైమావతి సందర్శించారు..**

**సిద్దిపేట జిల్లా,జనవరి 10, మన వార్త ప్రతినిధి** సిద్దిపేట పట్టణంలోని తుమ్మ లక్మణ్ నేతృత్వం లో గల సొసైటి నందు గొల్ల బామ చీరలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.నివివిధ రంగులలో చీరలను చూసి మంత్ర ముగ్ధులయ్యారు. మహిళలు చూడగానే ఆకట్టుకునే విధంగా చీరలు ఉన్నాయని తెలిపారు. గొల్ల బామ చీరల చరిత్ర, నేసే విధానం, ఇతరత్ర వివరాల గురించి వాళ్ల ని అడిగి తెలుసుకున్నారు. అంతర్జాతీయ ఖ్యాతి ఘటించిన గొల్ల బామ చీరలను జిల్లాకు ఒక బ్రాండ్ అని తెలిపారు. గొల్ల బామ చీరలను ప్రతి మహిళకు చేరేలా ప్రమోట్ చేసే బాధ్యత ప్రతి ఒక్కరిదని తెలిపారు.నికలెక్టర్ వెంట ఏడి హ్యాండ్లూమ్స్ సాగర్ తదితరులు ఉన్నారు.నిఅనంతరం అక్బర్ పేట–భూం పల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అటెండెన్స్, ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. మెడికల్ ఆఫీసర్ నుండి సిబ్బంది వరకు రోగులకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు

## ఘనంగా మైనంపల్లి జన్మదిన వేడుకలు...

**చిన్న శంకరంపేట జనవరి 10 ( మన వార్త ప్రతినిధి)** జన్మించిన గ్రామంలోనే జన్మదిన వేడుకలు జరుపుకున్న మహానుభావుడు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మెదక్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మాజీ ఎమ్మెల్యే మైనం పల్లి హనుమంతరావు జన్మదిన వేడుకలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు, మెదక్ జిల్లా సరిహద్దు ప్రాంతం నుండి ఆయనకు అభిమానులు కార్యకర్తలు భారీ కాన్వాయి తో ఘన స్వాగతం పలికారు, చిన్న శంకరంపేట మండలం గవలపల్లిలో నాయకులు అభిమానులు గజమాలతో స్వాగతం పలికారు, అనంతరం కొరివిపల్లి గ్రామంలోని దుర్గామాత ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు, జన్మదిన వేడుకలు అంబరాన్ని అంటే విధంగా సంబరాలు నిర్వహించారు, నియోజకవర్గంలో నుండే కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి అభిమానులు వేల సంఖ్యలో తరలివచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, వేదికపై సర్వమత ప్రార్థనలు నిర్వహించి ఆశీర్వాదాలు అందచేసే కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు నియోజకవర్గం నుండి కాకుండా ఇతర నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు, మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్, స్థానిక కొరవి పల్లి సర్పంచ్ పుల్లారావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాజీ జెడ్పిటిసి పోతరాజు రమణ, సరాఫ్ యాదగిరి, మాజీ ఎంపీపీలు పందరి గౌడ్, అరుణ ప్రభాకర్, టి పి సి సి రాష్ట్ర నాయకుడు చౌదరి సుప్రభాత రావు రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, డిసిసి నాయకులు శ్రీమాన్ రెడ్డి, సానా సత్యనారాయణ, రాజిరెడ్డి,గజవాడ నాగరాజు, అమర్ సేనారెడ్డి, తోట లింగమూర్తి, చిరంజీవి, రాజశేఖర్ రెడ్డి, రాజాసింగ్, మహేందర్ సింగ్, రాజ్ కుమార్ గౌడ్, అవుసుల రవీందర్, అక్బర్, ఆకుల నవీన్ కుమార్, తోపాడు వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు,



## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలి

**–మోకాళ్లపై నిరసన వ్యక్తం చేసిన బీసీ నాయకులు...**

**మంచిర్యాల, జనవరి 10 (మన వార్త ప్రతినిధి):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ, బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద మోకాళ్లపై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో అనేక సంవత్సరాలుగా బీసీల సామాజిక రక్షణ భద్రతకై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం లాగే బీసీల సామాజిక రక్షణ భద్రతకై బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీల అట్రాసిటీ చట్టాన్ని తీసుకు వస్తున్న తరుణంలో చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల అట్రాసిటీ చట్టాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేసి బీసీల పక్షాన నిలబడాలని కోరారు. బీసీలలో అనేక కులాలు కుల వివక్షకు గురవుతున్నాయని, సామాజిక భద్రత లేని కులాలు దేశంలో, రాష్ట్రంలో అనేకంగా ఉన్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ ఆక్ట్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, నాయకులు గజ్జల్లి వెంకటయ్య, షాకపూరి భీమ్సేన్, వేముల అశోక్, అంకం సతీష్, మాదరబోయిన నరసయ్య, చంద్రగిరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.



## క్రీడా స్ఫూర్తితో సీఎం కప్ క్రీడాజ్యోతి..

**–తాడికల్ లో ప్రారంభమైన సీఎం కప్ క్రీడాజ్యోతి..**

**శంకరపట్నం:జనవరి10(మనవార్త ప్రతినిధి)** శంకరపట్నం మండలం తాడికల్ లో మాజీ జడ్పిటిసి, టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్,గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత–తిరుపతి జిల్లా డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి శనివారం సీఎం కప్ క్రీడజ్యోతి ర్యాలీ నిర్వహించారు.అనంతరం కేశవపట్నంలో క్రీడా స్ఫూర్తితో సీఎం కప్ టార్చ్ ర్యాలీ నిర్వహించగా సీనియర్ క్రీడాకారులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, క్రీడ అభివృద్ధి అధికారి శ్రీనివాస్,తాడికల్ గ్రామ సర్పంచ్ దుర్గపు సుజాత–తిరుపతి పాల్గొని మాట్లాడుతూ,, సీఎం కప్ టార్చ్ ర్యాలీ సందర్భంగా విద్యార్థులకు యువకులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులకు చదువుతో పాటు ఆటల పట్ల ఆసక్తి ఉండాలని. గామీణ ప్రాంతాల్లో నైపుణ్యం ఉన్న క్రీడాకారుల నైపుణ్యాలను వెలికితీసి వారికి శిక్షణ ఇచ్చి వారిని ఉన్నత స్థాయికి తీసుకుపోవాలని ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకుందని అన్నారు.ప్రతిభ కలిగిన మీ అందరికీ మంచి ప్రోత్సాహాన్ని అందిస్తుందని వివరించారు. క్రీడాకారులకు ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీ తీసుకొచ్చిందని,స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేసిందని యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ మాత్రమే కాకుండా జిల్లాలో క్రీడల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రపంచంలో,దేశంలో అనేక క్రీడల్లో అవార్డులు తీసుకొని కీర్తి పొందిన వారు అంతా గ్రామీణ స్థాయి నుండి వచ్చిన వారే అని ఏదైనా ఒక ఆటలో ఆసక్తి ఉన్న దానిని ఎంపిక చేసుకొని శిక్షణ తీసుకోవాలన్నారు.ఆటలు ఆడి రాణిస్తే నేరుగా గ్రూప్ 1 డీఎస్పీ ఉద్యోగాలు ఇచ్చిందని, క్రికెట్ ఆడిన సిరాజ్ డీఎస్పీ ఉద్యోగం వచ్చిందన్నారు..గ్రామీణ, మండల జిల్లా,రాష్ట్ర స్థాయిలో జరిగే సీఎం కప్ టోర్నీలో విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోమాజీ సర్పంచ్ కీసర సుజాత సంపత్, కేశవపట్నం ఉపసర్పంచ్ విజయ్ కుమార్ సీనియర్ క్రీడాకారులు పూదరి మొగిలి, కేశవపట్నం సీనియర్ క్రీడాకారులు సంపత్,శ్రీనివాస్, శ్రీకాంత్,యువకులు ప్రభుత్వ, ప్రైవేట్ వ్యాయామ ఉపాధ్యాయులు,పేట సంఘము,నాయకులు శ్రీనివాస్,రామానంద తీర్థ, కిష్టయ్య,సర్పంచులు వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## అటవీ శాఖ అధికారుల హల్చల్



**వెంకటాపూర్ రామప్ప జనవరి10 మన వార్త ప్రతినిధి** ఎనుకనుంచి ఎం పోయిన పర్వాలేదు ముందునుంచు పోతే కథమేని .మల్లన్న పట్నానికి పందిరి వేయడానికి గుంజలు తెస్తే పైసలియ్యాలాట... పైసలిస్తేనే పని లేకుంటే కేసులే... ఇదేం విడ్డురమో.. వెంకటాపూర్ సెక్షన్, బీట్ అధికారుల తీరిపై ప్రజల ఆగ్రహం. వెంకటాపూర్ అటవీ శాఖ అధికారులు తీవ్ర వాసుళ్లకు పాటుపడుతున్నట్లు తెలుస్తోంది. వెంకటాపూర్ మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో నూతన గృహాలు నిర్మించుకుంటున్న వారి వద్దకు వెల్లి మామూలు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఓ సెక్షన్ ఆఫీసర్ తో పాటు ఓ బీట్ ఆఫీసర్ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలుస్తుంది. తాజాగా శనివారం మండల కేంద్రంలోని తాళ్లపాడు సెంటర్లో నివాసం ఉంటున్న గునిగంటి రఘు మల్లన్న పట్నాలు వేసుకునేందుకు బంధుమిత్రులను ఆహ్వానించారు. ఇదే క్రమంలో ఇంటి ముందు తన పాత కర్రలతో పందిరి వేసుకునేందుకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో అటుగా వెళ్తున్న ఫారెస్ట్ సెక్షన్ బీట్ అధికారులు పాత పందిరి గుంజలను చూశారు. ఇవి ఎక్కడ నుంచి తెచ్చారు చెప్పండి అంటూ వారిని ఇబ్బందులకు గురి చేశారు. 5000 చెల్లించలాని డిమాండ్ చేశారు. ఆ బడితలు గుంజలు పాతవేనని మొరపెట్టుకున్నప్పటికీ నానా హంగామా సృష్టించారు. ఈ క్రమంలో చుట్టుపక్కల వారు గుమ్మిగుడి ఆ హంగామను ఫోటోలు వీడియోలు చిత్రీకరించారు. ఈ గొడవ ఎటువైపు వెళుతుందోనని భావించిన అటవీశాఖ సెక్షన్ బీట్ అధికారులు తిరిగి సోమవారం రసీదు పట్టుకుని వస్తాం అదే రోజు పైసలు చెల్లించాలని హుకుం జారీ చేస్తూ చల్లగా అక్కడి నుంచి జారుకున్నారు. ఈ ఇద్దరి అటవీశాఖ అధికారుల తీరుపై మండల కేంద్రంలో చేర్చాని అంశంగా మారింది. అమాయక ప్రజల నుంచి అక్రమంగా పైసలు వసూలు చేస్తున్నట్లు మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ నలుగురు గమ్మి కూడకపోతే బలవంతంగా రూ 5000 తీసుకునేవారని ఇప్పటికైనా అటవీశాఖ ఉన్నత అధికారులు స్పందించి నానా హంగామా సృష్టించిన సెక్షన్ బీట్ అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చేగుంట లో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి జన్మదిన వేడుకలు




**చేగుంట జనవరి 10ని ( మన వార్త ప్రతినిధ)** చేగుంట మండల కేంద్రంలో మైనంపల్లి హనుమంతరావు 60వ జన్మదిన వేడుకలు దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చేగుంట మండల కాంగ్రెస్ నాయకులు చేగుంట సర్పంచ్ స్రవంతి సతీష్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, చేగుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మాట్లాడుతూ చేగుంట మండల కేంద్రంలో హనుమంతరావు జన్మదిన వేడుకలు జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉంది ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు. మనకు భగీరథుడు తపస్సు చేస్తే దివి నుండి భూమికి నీరు వచ్చింది నిజమైన భగీరథుడు మైనంపల్లి హనుమంతరావు ఎందుకంటే 20 సంవత్సరాల క్రితం మన చేగుంటలో నీటి సమస్య చాలా ఉండేది మైనంపల్లి హనుమంతరావు వందల బోర్లు వేసి వందల ట్యాంకర్లతో నీటి దాహం తీర్చిన ఘనత మన మైనంపల్లి హనుమంతరావు అని అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంటమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, చేగుంట సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్, ఉప సర్పంచ్ మొహమ్మద్ రఫీ,ఏఎంసి డైరెక్టర్లు, వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టండి



**వేములవాడ జనవరి 10 (మన వార్త)** అభివృద్ధి సంక్షేమానికి పట్టం కట్టాలని ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు..శనివారం వేములవాడ మున్సిపల్ విలీన గ్రామం అయిన శత్రాజ్పల్లి 1 వార్డు,2 వార్డు పరిధిలో 23 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు ..నినివారు మాట్లాడుతూ ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నిలబడి వాటిని పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారు..శత్రాజ్పల్లి లో సూమరు 1 కోటి 43 లక్షలతో పేద ప్రజలకు ఉపయోగ పడేల ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావస్తుందన్నారు..ఇక్కడ ఆసుపత్రి నిర్మాణం చేపట్టడమా వలన చుట్టూ పక్కల గ్రామాలకు శత్రాజ్పల్లి ఒక హబ్ గా మారుతుందని తెలిపారు..10 కోట్లతో మురుగు నీరు గుడి చేరవు,మూలవాగులో మురికి నీరు కలవకుండా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం అన్నారు..నిరాష్ట్ర ప్రభుత్వం గతఎన్నికలో ఇచ్చిన హామీలను ఒక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామని నిఅందులో భాగంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం,200 యూనిట్ల ఉచిత విద్యుత్,నూతన రేషన్ కార్డులు మంజూరు చేసిందని ప్రతి ఒక్కరికి 6 కిలోల చొప్పున సన్నం బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు..నిరాష్ట్రాన్ని గత పాలకులు అప్పుల ఊబిలో ముంచారని విమర్శించారు..అయిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి సంక్షేమాన్ని ఎక్కడ ఆపడం లేదన్నారు..నికొత్తపేట చెరువు,బామట్ల కుంటలో నీటిని నింపుతామని హామీ ఇచ్చారు..కాల్వ లో ఏవైనా పిచ్చి మొక్కలు ఉంటే వాటిని తొలగించాలని అధికారులకు సూచించారు..నిప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించిన విప్ని1 కోటి 43 లక్షలతో నిర్మాణం అవుతున్న 30 పడుకల ప్రభుత్వ ఆసుపత్రిని రాష్ట్ర ప్రభుత్వవిప్ పరిశీలించారు..పనులు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు..నిఈ కార్యక్రమంలో వేములవాడ మార్కెట్ కమిటీ చైర్మన్ రోండి రాజు,మున్సిపల్ కమిషనర్ అన్వేష్,మాజీ కౌన్సిలర్ సంగ హన్మవ్వ ,డీసీసీ ఉప అధ్యక్షులు సంగ స్వామి యాదవ్ నాయకులు లింగంపల్లి కిరణ్,పొన్నాల మోహన్,స్తంభశీపల్లి తిరుపతి,కిషన్,తిరుపతి,అంజయ్య కొమురయ్య,లక్ష్మి రాజాశీ తదితరులు ఉన్నారు..

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం...

**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**

**-ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...**



**వేములవాడ జనవరి 10 (మన వార్త)** పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ పట్టణ పరిధిలోని అర్హులైన 40 మంది లబ్ధిదారులకు 14 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శనివారం పంపిణీ చేశారు. నిఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని అందులో భాగంగా మహిళ ప్రజలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 500 సిలిండర్, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు...నిమన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..నిపేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు..గత ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 10 సంవత్సరాలలో 400 కోట్లు పంపిణీ చేస్తే ప్రజా ప్రభుత్వ ఏర్పడిన నాటినుండి నేటి వరకు 800 కోట్ల మేర లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు..

## ఈనెల 17, 18 తేదీల్లో దుబ్బ రాజన్న జాతర పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆలయ ఈవో రమాదేవి....



**వేములవాడ జనవరి 10 (మన వార్త)** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్యపల్లి గ్రామంలో కొలువై ఉన్న గ్రామ దేవత శ్రీ దుబ్బ రాజన్న స్వామి జాతర ఉత్సవాలకు రంగం సిద్ధమైంది. ఈ నెల 17, 18 తేదీలలో వైభవంగా నిర్వహించనున్న జాతరకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈవో రమాదేవి శనివారం ఘనంగా ఆవిష్కరించారు. నాగయ్యపల్లి గ్రామస్తులు, జాతర కమిటీ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈవో మాట్లాడుతూ.. గ్రామ దేవతల ఆశీస్సులతో జాతరను సంప్రదాయబద్ధంగా, శాంతియుతంగా నిర్వహించాలని కోరారు. జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కమిటీ సభ్యులకు ఆమె సూచించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవాలని గ్రామ పెద్దలు కోరారు. ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు, గ్రామ ప్రముఖులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# బిజెపి తోటే పట్టణ అభివృద్ధి సాధ్యం..

**-నాయిని చెరువు తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలకు బిజెపి నాంది...**

**-బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్...**

**జమ్మికుంట, జనవరి 10( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట పట్టణ అభివృద్ధి బీ జే పి తోనే సాధ్యం అవుతుందని బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ అన్నారు.భారతీయ జనతా పార్టీ జమ్మికుంట పట్టణ అభివృద్ధికై మరియు నాయిని చెరువు రిజర్వాయర్ కోసం అనేక ఉద్యమాలు చేసి గత టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మేడలు వంచి అభివృద్ధి సాధించడంలో బిజెపి పార్టీ మొదటి వరుసలో ఉందని అన్నారు.పట్టణంలోని నాయిని చెరువు 290 ఎకరాలు ఉన్నప్పటికీ, రిజర్వాయర్ పేరుతో బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించి ఇటు పట్టణ ప్రజల కు అహ్లాదకరమైన వాతావరణ ఉండేలా పార్కు,వాకింగ్ ట్రాక్, బతుకమ్మ ఘాట్, చెరువు లోపల బోటింగ్ తో పాటు ఆబాధి జమ్మికుంట , మాచినపల్లి, మోత్కుగూడెం తోపాటు పట్టణ ప్రజలకు మరియు వ్యవసాయాలకు సమృద్ధిగా పంటలు పండించే విధంగా నీరు నిల్వ ఉండేలా తయారు చేసి అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో బిజెపి పార్టీ పనిచేస్తుందని తెలిపారు.అదే స్ఫూర్తితో ఇప్పుడు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తో నాయిని చెరువుని పర్యాటక కేంద్రంగా మారుస్తూ, బోటింగ్ (పడవలో ప్రయాణం చేసే విధంగా) ఏర్పాటుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



## కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు..



**కరీంనగర్ జనవరి 10 (మన వార్త)** కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావు నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ సూచనల మేరకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కరీంనగర్ అసెంబ్లీ ఇన్చార్జిగా వెలిచాల రాజేందర్ రావును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ రాజేందర్ రావుకు నియోజకవర్గ ఇన్చార్జి నియమానికి సంబంధించి లేఖను అందించారు. . ఈ సందర్భంగా వెలిచాల రాజేందర్ రావు మాట్లాడుతూ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు. రాజేందర్ రావ్ నియామకంతో కరీంనగర్ కాంగ్రెస్ నాయకులు మాజీ కార్పొరేటర్లు మాజీ కౌన్సిలర్లు సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు వివిధ సంఘాల నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్యులు వెలిచాల అభిమానులు సన్నిహితులు పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. కరీంనగర్లో ఇక కాంగ్రెస్ పార్టీకి తిరుగు లేదని రాబోయే రోజుల్లో రాజేందర్ రావు నాయకత్వంలో నియోజకవర్గ పరిధిలో బ్రహ్మాండంగా పార్టీ ముందుకు సాగుతుందని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# కళతప్పిన పాపన్న విగ్రహం..



**జమ్మికుంట, జనవరి 10( మన వార్త (ప్రతినిధి):** పట్టణంలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం కలతప్పింది.పాపన్న గెరిల్లా సైన్యాన్ని తయారుచేసి మొగలు చక్రవర్తులతో పోరాడి విజయం సాధించి,పెద్దలను దోచి పేదలకు పంచి రాబిన్ హుడ్ గా కీర్తించాడు. అతని వీరత్వానికి విజయానికి చేతిలో బల్లెం అని చెప్పుకుంటారు.సర్వాయి పాపన్న జయంతి,వర్ధంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుంది.అలాంటి వీరుని వీరాత్వానికి చిహ్నంగా భావించే బల్లెం విగ్రహం చేతిలో లేకపోవడంతో కళతప్పింది.అధికారులు,గౌడ సంఘం నాయకులు పాపన్న విగ్రహం చేతిలోని బల్లెం తిరిగి ఏర్పాటు చేసి విగ్రహానికి వీరత్వం తేవాలని ప్రజలు, గౌడ కులస్తులు కోరుతున్నారు.

# మాజీ కౌన్సిలర్ కుటుంబానికి పరామర్శ..



**జమ్మికుంట, జనవరి 10( మన వార్త (ప్రతినిధి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు మాజీ కౌన్సిలర్ పొనగంటి సారంగం ఇటీవల మరణించగా కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ బాబు శనివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన చిత్రపటానికి పూలమల వేసి నివాళులు అర్పించారు.నిఅధైర్యపడవద్దు అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసా కల్పించారు.ప్రణవ్ వెంట పట్టణ అధ్యక్షుడు రమేష్,మండల అధ్యక్షురాలు స్వప్న,నాయకులు మల్లయ్య,కోటి, సదయ్య,రవీందర్,శ్రీనివాస్,విష్ణు,రాము,సలీం, సజ్జు,రేణుక,శివ కుమార్,శ్రీకాంత్,ఓదెలు, తదితరులు ఉన్నారు.

# రెండవ సీఎం కప్ టోర్నమెంట్స్ టార్చ్ ర్యాలీ..



**జమ్మికుంట, జనవరి 10( మన వార్త (ప్రతినిధి):**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 2వ సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక కార్యక్రమంలో భాగంగా రెండు రోజుల పాటు నిర్వహిస్తున్న టార్చ్ ర్యాలీ శనివారం జమ్మికుంట మండలానికి చేరుకుంది. జమ్మికుంట పట్టణంలో టార్చ్ ర్యాలీ నిర్వహించారు.కరీంనగర్ జిల్లా పేట సంఘం అధ్యక్షులు బాబు శ్రీనివాస్, పేట సంఘం సెక్రటరీ ఆడేపు శ్రీనివాస్ టార్చ్ ర్యాలీ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీలత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం, రూరల్ టు గ్లోబల్, అనే నిదానంతో ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసే విధంగా ఈ కార్యక్రమం రూపొందించారని, ఇందులో విద్యార్థులు, యువత భాగం అవ్వాలని, సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, మంచి దేహదారుఢ్యాన్ని రూపొందించుకోవాలని, క్రీడల్లో ప్రతిభ కనబరిచి మన గ్రామానికి, మండలానికి, జిల్లాకి, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్ గౌడ్,ఎస్ జి ఎఫ్ సెక్రటరీ శ్రీలత ,పిటి భగత్, తదితర వ్యాయామా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బెజ్జంకిలో చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీ




**బెజ్జంకి, జనవరి 10(మన వార్త (ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలో చీఫ్ మినిస్టర్ కప్ టార్చ్ ర్యాలీ గ్రామ సర్పంచ్ బొల్లశీ శ్రీధర్ పెద్దన్న టార్చ్ వెలిగించి ర్యాలీ ప్రారంభించారు. ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ బొల్లం శ్రీధర్ మాట్లాడుతూ గ్రామీణ యువకుల నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ స్థాయిలో వారి ప్రతిభను గుర్తించడానికి ఈ సీఎం కప్ చాలా ఉపయోగపతాయని,కావున గ్రామ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ధూమల మహేష్ మరియు వార్డు సభ్యులు బోనగం రమేష్,లింగాల శ్రీనివాస్,పొట్లపెల్లి శివ,రావుల లక్ష్మి నర్సయ్య,ఎలిగే సతీష్ ,బోనగిరి సాయి సింధు చంద్రయ్య,తిప్పారపు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ చేతుల మీదుగా మన వార్త నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**వేములవాడ జనవరి 10 (మన వార్త)** వేములవాడ నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికప్పుడు నిజమైన సమాచారం అందిస్తూ విశ్వసనీయతను సంపాదించుకున్న మన వార్త పత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ శనివారం ఆవిష్కరించారు.నిఈ సందర్భంగా ఎమ్మెల్యే అది శ్రీనివాస్ మాట్లాడుతూ మన వార్త పత్రిక ప్రజా సమస్యలను ధైర్యంగా వెలుగులోకి తీసుకొస్తూ, ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరేలా కీలక పాత్ర పోషిస్తున్నదని ప్రశంసించారు. ప్రజల పక్షాన నిలబడి నిరంతరం సేవ చేస్తున్న మన వార్త పత్రిక మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.నిఈ కార్యక్రమంలో మన వార్త రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ దెబ్బేటి ప్రవీణ్, బుస బుచ్చిబాబు, కట్కూరి ప్రశాంత్, కొమరవెల్లి సంతోష్, చేపూరి హరీష్ పాల్గొన్నారు.

# నూతన సర్పంచులతో పోలిస్ లు సమావేశం..



**ఇల్లందకుంట,జనవరి10( మన వార్త (ప్రతినిధి):**ఇల్లందకుంట మండలంలో శాంతి భద్రతలు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై నూతన సర్పంచులతో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జమ్మికుంట రూరల్ సీ ఐ లక్ష్మి నారాయణ , ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్, ఇల్లందకుంట తహసిల్దార్ డి. రాజమల్లు తో కలిసి సమావేశం నిర్వహించారు.నిఈ సమావేశంలో గ్రామాల్లో ఎదురవుతున్న ప్రధాన సమస్యలైన రోడ్డు భద్రత, సీసీ కెమెరాల ఏర్పాటు, సైబర్ నేరాలపై అవగాహన, మాదక ద్రవ్యాల నియంత్రణ పై ప్రజలకు అవగాహన కల్పించడంలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.నిగ్రామాల్లో ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు వెంటనే పోలీస్ శాఖకు సమాచారం అందించాలని, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ చట్టపరమైన పరిధిలో సమస్యలను పరిష్కరించాలని సర్పంచులకు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

# ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా వన్నాల శివాజీ..

**జమ్మికుంట/హుజురాబాద్, జనవరి 10,( మన వార్త (ప్రతినిధి):** హుజురాబాద్ పట్టణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గా ఎన్నికైన వన్నాల శివాజీ కి ఘన సన్మానం స్థానిక హుజురాబాద్ పట్టణంలో బీసీ జేఏసీ అధ్యక్షుల ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికలలో హుజురాబాద్ మండలం రాంపూర్ గ్రామ ఉ పసర్పంచ్ గా ఎన్నికై ఉపసర్పంచ్ ల ఫోరం అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా వన్నాల శివాజీ కి ఘనంగా సన్మానించడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ ఉ పసర్పంచ్ గానే కాక ముందు మరెన్నో పదవులను అధిరోహించాలని గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల ఎప్పటికప్పుడు తన సేవలను అందిస్తూ, ప్రజల ఆధార అభిమానాలను చురగుణాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ జేఏసీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు వెంకన్న, వేముల అశోక్ షార్ట్ ఫిలిం ప్రొడ్యూసర్ ఏఎంసి డైరెక్టర్, బండారి సదానందం, బీసీ జేఏసీ ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, మాజీ కౌన్సిలర్ కేసిరెడ్డి నరసింహారెడ్డి, పూలే కమిటీ అధ్యక్షులు ఇప్పలపల్లి చంద్రశేఖర్, వడ్లకొండ, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, గరవేణి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడికే శిక్ష నేరస్తుడికి రక్షణ?



**డెస్క్ :** నేరం చేసినవాడు శిక్ష అనుభవించాలి. బాధితుడికి న్యాయం జరగాలి. ఇది చట్ట వ్యవస్థ యొక్క మూల సూత్రం. కానీ నేటి పరిస్థితుల్లో ఈ సూత్రం తలకిందులవుతున్నదా? అన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. అనేక సందర్భాల్లో నేరస్తుడు వ్యవస్థ రక్షణలోకి వెళ్లిపోతేడ బాధితుడే కోర్టుల చుట్టూ తిరుగుతూ, పోలీస్ స్టేషన్ల మధ్య నలిగిపోతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఇది కేవలం వ్యక్తిగత సమస్య కాదుడ వ్యవస్థ వైఫల్యానికి అద్దం.నిన్యాయం కోసం ముందుకొచ్చిన బాధితుడికి ఎదురయ్యేది మానసిక ఒత్తిడి, ఆర్థిక భారం, సామాజిక ఒంటరితనం. ఫిర్యాదు చేసినందుకే బెదిరింపులు, కేసులు, ప్రతీకార చర్యలు ఎదుర్కోవాల్సి వస్తున్నాయి. సాక్ష్యాలు ఉన్నా విచారణ ఆలస్యం, ప్రభావవంతుల జోక్యం, చట్టంలోని చిట్కాలు నేరస్తులకు కవచంగా మారుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగా బాధితుడి జీవితమే శిక్షగా మారుతోంది.నిఇక నేరస్తుల విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. రాజకీయ, ఆర్థిక, సామాజిక బలం ఉన్నవారు చట్టాన్ని తమకు అనుకూలంగా మలుచుకుంటున్నారన్న ఆరోపణలు పెరుగుతున్నాయి. కేసులు నమోదైనా అరెస్టులు ఆలస్యం, చార్జ్‌షీట్లు బలహీనంగా మారడం, సాక్షులు మారిపోవడం వంటి పరిణామాలు న్యాయంపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి. చట్టం అందరికీ సమానమనే మాట కేవలం పుస్తకాల్లోనే మిగులుతోందా? అన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది.నిఈ పరిస్థితుల్లో ప్రజలు అడుగుతున్న ప్రశ్న ఒక్కటే—న్యాయం కోసం పోరాడటం తప్పా? బాధితుడే భయపడాల్సిన సమాజం న్యాయసమాజం ఎలా అవుతుంది? చట్ట అమలు సంస్థలు, న్యాయవ్యవస్థ, పాలకులు ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ఉంది. బాధితుడికి భరోసా, నేరస్తుడికి భయం కలిగే విధంగా వ్యవస్థను బలోపేతం చేయకపోతేడ "బాధితుడికే శిక్ష, నేరస్తుడికే రక్షణ" అన్న భావన మరింత లోతుగా పాతుకుపోయే ప్రమాదం ఉంది.

# కొద్దిమందికే సంపద.. కోట్ల జనానికి కష్టాలు..?



**డెస్క్,** దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి దిశగా సాగుతోందన్న ప్రభుత్వ గణాంకాల మధ్య, సామాన్యుల జీవితాల్లో మాత్రం ఆ వృద్ధి ప్రతిబింబించకపోవడం ఇప్పుడు ప్రధాన చర్చగా మారింది. ఒక వైపు కొద్దిమంది వద్ద అపార సంపద కేంద్రీకృతమవుతుండగా, మరోవైపు కోట్లాది మంది జీవన అవసరాల కోసం రోజూ పోరాడుతున్న పరిస్థితి కనిపిస్తోంది. సంపద పంపిణీలో పెరుగుతున్న అసమానతలు సమాజంలో అసంతృప్తిని, ఆగ్రహాన్ని పెంచుతున్నాయి.నిపెరుగుతున్న జీడీపీ, స్టాక్ మార్కెట్ రికార్డులు, కార్పొరేట్ లాభాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా, అదే సమయంలో ఉద్యోగ భద్రత లేని పని, తక్కువ జీతాలు, పెరుగుతున్న ధరల భారం సామాన్యుడిని నలిపేస్తున్నాయి. ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు పైస్థాయిల్లోనే ఆగిపోతున్నాయా? అనే ప్రశ్న బలంగా వినిపిస్తోంది. మధ్యతరగతి కుటుంబాలు ఖర్చులు తగ్గించుకోవాల్సిన పరిస్థితిలోకి వెళ్లిపోతుంటే, పేదవర్గాలు అప్పుల ఊబిలో చిక్కుకుంటున్నాయి.నిపాలసీలు నిజంగా ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రూపొందుతున్నాయా? లేక పెద్ద పెట్టుబడిదారుల ప్రయోజనాలకే పరిమితమవుతున్నాయా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. పన్ను రాయితీలు, సబ్సిడీలు, విధాన నిర్ణయాలు ఎక్కువగా కార్పొరేట్ వర్గాలకు లాభపడుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. రైతులు, కూలీలు, చిన్న ఉద్యోగులు మాత్రం అదే స్థాయిలో మద్దతు పొందలేకపోతున్నారన్న అభిప్రాయం బలపడుతోంది.నిసంపద కొద్దిమందికే కేంద్రీకృతమయ్యే పరిస్థితి కొనసాగితే, అది కేవలం ఆర్థిక సమస్యగానే కాదు, సామాజిక సంక్షోభంగా మారే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. సమాన అవకాశాలు, న్యాయమైన ఆదాయ పంపిణీ లేకుండా దేశ అభివృద్ధి సాధ్యమా? అన్న ప్రశ్నకు సమాధానం వెతకాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. లెక్కలకే పరిమితమైన వృద్ధి కాకుండా, ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే అభివృద్ధి అవసరమన్న డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది.

# సిస్టమ్‌ను శుభ్రం చేసే రోజు వస్తుందా?




**డెస్క్ :** దేశవ్యాప్తంగా వ్యవస్థపై ప్రజల అసంతృప్తి రోజురోజుకూ పెరుగుతోంది. చిన్న పని చేయించుకోవాలంటే లంచం ఇవ్వాల్సిన పరిస్థితి, హక్కు అడిగితే అవమానానికి గురయ్యే వాతావరణం ఇంకా కొనసాగుతూనే ఉంది. చట్టాలు కఠినంగా ఉన్నాయనే ప్రచారం ఉన్నా, వాటి అమలు మాత్రం భూమిపై కనిపించడంలేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సిస్టమ్‌లో లోపాలే కాదు, లోపాల్ని అవకాశాలుగా మార్చుకున్నవాళ్లే పెరుగుతున్నారనే అభిప్రాయం బలపడుతోంది.నిఎన్నికల వేళ ప్రతి ప్రభుత్వం వ్యవస్థను శుభ్రం చేస్తామంటూ హామీలు ఇస్తోంది. కానీ అధికారంలోకి వచ్చాక అదే సిస్టమ్‌లో సౌకర్యంగా కొనసాగుతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. అవినీతి కేసులు బయటపడుతున్నా, విచారణలు సాగుతూనే ఉంటున్నాయి. తుది శిక్షలు పడకపోవడంతో తప్పు చేసినవారిలో భయం కనిపించడంలేదు. ఈ పరిస్థితి వ్యవస్థలోని లోపాలను మరింత బలపరుస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి.నిఇదే సమయంలో సామాన్యుడి నమ్మకం తీవ్రంగా దెబ్బతింటోంది. కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, న్యాయం కోసం సంవత్సరాల పాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి ప్రజలను నిరాశకు గురిచేస్తోంది. నిజాయితీగా బతికేవారే శిక్ష అనుభవిస్తున్నారనే భావన పెరుగుతోంది. ఇది కేవలం వ్యక్తిగత సమస్యగా కాకుండా, ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.నిసిస్టమ్‌ను నిజంగా శుభ్రం చేయాలంటే ప్రకటనలు కాదు, కఠిన నిర్ణయాలు కావాలని ప్రజలు కోరుతున్నారు. విచారణలు వేగంగా పూర్తవ్వాలి. తప్పు చేసినవారికి రాజకీయ, అధికార అండలు లేకుండా శిక్షలు పడాలి. అప్పుడే వ్యవస్థపై నమ్మకం తిరిగి వస్తుంది. లేకపోతే "సిస్టమ్‌ను శుభ్రం చేస్తాం" అన్నది మరో నినాదంగానే మిగిలిపోతుందా? అన్న ప్రశ్నకు సమాధానం ఇవ్వాల్సిన బాధ్యత పాలకుల మీదే ఉంది.

# నిసోషల్ మీడియా న్యాయస్థానమా?




**అమరావతి :** దేశంలో న్యాయం కోసం కోర్టులు ఉన్నా, తీర్పులు మాత్రం సోషల్ మీడియాలో వెలువడుతున్నాయా అనే ప్రశ్నలు బలపడుతున్నాయి. ఒక వీడియో, ఒక పోస్టు, ఒక హ్యాష్‌ట్యాగ్ చాలు—నిందితుడిగా ముద్ర వేయడానికి. విచారణకు ముందే తీర్పులు, ఆధారాలకంటే భావోద్వేగాలకు ప్రాధాన్యం—ఇవన్నీ సోషల్ మీడియాను న్యాయస్థానంలా మార్చుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.నిఘటన ఏదైనా సరే, పూర్తి వివరాలు బయటకు రాకముందే అభిప్రాయాలు ఏర్పడుతున్నాయి. నిజానిజాలు తేలకముందే ట్రోలింగ్, బెదిరింపులు, క్యాంపెయిన్లు మొదలవుతున్నాయి. ఒకరి జీవితం మొత్తాన్ని క్షణాల్లో ధ్వంసం చేసే శక్తి ఇప్పుడు వైరల్ పోస్టుల చేతిలోకి వెళ్లింది. ఈ పరిస్థితిలో న్యాయ ప్రక్రియకు గౌరవం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.నిఇదే సమయంలో ట్రెండ్స్ కోసం కొన్ని అంశాలను కావాలనే అతిశయోక్తిగా చూపిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. వీక్షణలు, లైకులు, షేర్ల కోసం నిజం పక్కకు నెట్టబడుతోందా అనే సందేహాలు తలెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో ఏర్పడే ఒత్తిడి కారణంగా అధికార సంస్థలు కూడా ఆతురతగా స్పందించాల్సిన పరిస్థితి వస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.నిసోషల్ మీడియా ప్రజల గొంతుగా ఉండాలి గానీ, న్యాయస్థానంగా మారకూడదన్నది నిపుణుల అభిప్రాయం. అభిప్రాయం వ్యక్తం చేయడం హక్కే అయినా, తీర్పు చెప్పడం కోర్టుల పని. లేకపోతే న్యాయం డిజిటల్ గుంపుల చేతిలో బందీగా మారే ప్రమాదం ఉందన్న హెచ్చరికలు వినిపిస్తున్నాయి. చివరికి ప్రశ్న ఒక్కటే—సోషల్ మీడియా నిజంగా న్యాయాన్ని కాపాడుతోందా? లేక న్యాయ ప్రక్రియను దెబ్బతీస్తోందా?

## 'అనగనగా ఒక రాజు' సెన్సార్ పూర్తి..




**హైదరాబాద్** టాలీవుడ్ యువ హీరో నవీన్ పోలిశెట్టి ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'అనగనగా ఒక రాజు' సంక్రాంతి పండుగ కానుకగా జనవరి 14న థియేటర్లలో ఘనంగా విడుదలకు సిద్ధమైంది. కుటుంబ ప్రేక్షకులను లక్ష్యంగా చేసుకుని రూపొందించిన ఈ చిత్రానికి మారి దర్శకత్వం వహించగా, యువ నిర్మాత నాగవంశీ నిర్మించారు. తాజాగా ఈ సినిమా సెన్సార్ ప్రక్రియను పూర్తి చేసుకుని యూ ఏ సర్టిఫికెట్‌ను పొందింది. నవ్వుకు వయసుతో సంబంధం లేదని, ప్రతి వర్గం ప్రేక్షకులు హాయిగా ఆస్వాదించగల చిత్రమని చిత్ర బృందం వెల్లడించింది. సెన్సార్ అనంతరం సినిమా నిడివిని 2 గంటలు 20 నిమిషాలుగా ఖరారు చేశారు.నిఇటీవల విడుదలైన పోస్టర్‌లో నవీన్ పోలిశెట్టి బుల్లెట్ బైక్‌పై కూర్చుని పల్లెటూరి వాతావరణంలో అభిమానులకు చేతులు ఊపుతూ కనిపించడం ఆకట్టుకుంటోంది. సాధారణ యువకుడి లుక్‌లో చలాకీగా నవ్వుతూ కనిపించిన ఆయనకు సోషల్ మీడియాలో మంచి స్పందన లభిస్తోంది. ఈ చిత్రంలో నవీన్ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించగా, రావు రమేష్, తారక్ పొన్నప్ప, నాగ్ రాజ్ కొట్టు, సాన్వి మేఘన కీలక పాత్రల్లో కనిపిస్తున్నారు. మిక్కీ జె మేయర్ సంగీతం అందించగా, జె యువరాజ్ సినిమాటోగ్రఫీ నిర్వహించారు.నివినోదాత్మక పెళ్లి నేపథ్యంలో సాగే ఈ కథ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా రూపొందింది. ఇప్పటికే విడుదలైన పాటలు, పోస్టర్లు, ట్రైలర్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచాయి. వినూత్న ప్రమోషన్లతో చిత్ర బృందం సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇంకొన్ని రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానున్న 'అనగనగా ఒక రాజు' సంక్రాంతి సందడిలో ఫ్యామిలీ ఆడియన్స్‌కు పూర్తి స్థాయి వినోదాన్ని అందిస్తుందని చిత్ర బృందం నమ్మకం వ్యక్తం చేస్తోంది.

## 'రాజా సాబ్' బాక్సాఫీస్ జాతర..




**-తొలిరోజే రూ. 112 కోట్లు...**

**హైదరాబాద్** రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా, మారుతి దర్శకత్వంలో రూపొందిన హారర్ కామెడీ చిత్రం 'ది రాజా సాబ్' బాక్సాఫీస్ వద్ద ప్రభంజనం సృష్టిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలి రోజే కలెక్షన్ల సునామీని నమోదు చేసింది. తొలి రోజు ప్రపంచవ్యాప్తంగా రూ. 112 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది.నిఈ చిత్రంతో ప్రభాస్ ఖాతాలో మరో భారీ ఓపెనర్ చేరింది. బాహుబలి 2, సాహో, ఆదిపురుష్, సలార్, కల్కి చిత్రాల తర్వాత రూ. 100 కోట్లకు పైగా ఓపెనింగ్ సాధించిన ఆరో చిత్రంగా 'రాజా సాబ్' నిలిచింది. ఈ ఘనత సాధించిన ఏకైక భారతీయ హీరోగా ప్రభాస్ మరోసారి రికార్డు సృష్టించారు.నివసూళ్ల వివరాల ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రం రూ. 58 కోట్ల వసూళ్లు సాధించింది. కర్ణాటకతో పాటు ఇతర రాష్ట్రాల్లో రూ. 18 కోట్లు, ఓవర్సీస్ మార్కెట్లలో రూ. 36 కోట్ల వసూళ్లు నమోదు చేసింది.నిమారుతి మార్క్ వినోదం, ప్రభాస్ క్రేజ్ కలిసి ప్రేక్షకులను థియేటర్లకు భారీగా రప్పిస్తున్నాయి. తొలి రోజే ఈ స్థాయిలో వసూళ్లు రావడంతో రాబోయే రోజుల్లో బాక్సాఫీస్ వద్ద 'రాజా సాబ్' జోరు మరింత పెరిగే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## కోచ్ జెలెజ్నీతో విడిపోయిన నీరజ్ చోప్రా..



**న్యూఢిల్లీ** భారత స్టార్ జావెలిన్ త్రోయర్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా తన కోచ్ జాన్ జెలెజ్నీతో కోచింగ్ భాగస్వామ్యాన్ని ముగించుకున్నాడు. ఈ నిర్ణయం ఇద్దరి పరస్పర అంగీకారంతో తీసుకున్నదని సంయుక్త ప్రకటనలో వెల్లడించారు. తమ మధ్య నమ్మకం, గౌరవం కొనసాగుతాయని స్పష్టం చేశారు.నిజెలెజ్నీ శిక్షణలోనే నీరజ్ తొలిసారిగా 90 మీటర్ల మార్క్‌ను దాటిన సంగతి గుర్తు చేశారు. ఈ ప్రయాణం తనకు ఎంతో అర్థవంతమైందని నీరజ్ తెలిపాడు. చిన్ననాటి హీరో అయిన జెలెజ్నీ వద్ద శిక్షణ పొందడం ప్రత్యేక అనుభవమని, టెక్నిక్, రిథమ్, కదలికలపై ఆయన ఆలోచన విధానం నుంచి చాలా నేర్చుకున్నానని పేర్కొన్నాడు.నిజెలెజ్నీ కూడా ఈ భాగస్వామ్యంపై సంతృప్తి వ్యక్తం చేశాడు. నీరజ్ లాంటి అథ్లెట్‌తో పని చేయడం గొప్ప అనుభవమని, అతను 90 మీటర్ల మార్క్‌ను దాటడంలో తాను సహాయపడగలిగినందుకు ఆనందంగా ఉందని తెలిపాడు. ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు 12 రోజుల ముందు వెన్నునొప్పి రావడం అతని అవకాశాలను ప్రభావితం చేసిందని పేర్కొన్నాడు.నిఇకపై తన శిక్షణ బాధ్యతలను తానే చూసుకోవాలని నీరజ్ నిర్ణయించుకున్నాడు. ఇప్పటివరకు పని చేసిన ఉత్తమ కోచ్‌ల నుంచి నేర్చుకున్న పాఠాలను ఆచరణలో పెట్టనున్నట్లు వెల్లడించాడు. 2026 సీజన్‌పై ఆశాభావం వ్యక్తం చేస్తూ, 2027 ప్రపంచ ఛాంపియన్‌షిప్, 2028 ఒలింపిక్స్ తన ముందున్న ప్రధాన లక్ష్యాలని నీరజ్ స్పష్టం చేశాడు.

## కివీస్‌తో తొలి వన్డే గంభీర్ కన్నింగ్ ప్లాన్...



**ముంబై** కొత్త సంవత్సరం ఆరంభంలో టీమిండియా మరో కీలక వన్డే సిరీస్‌కు సిద్ధమైంది. దక్షిణాఫ్రికాతో సిరీస్ ముగిసిన వెంటనే స్వదేశంలో న్యూజిలాండ్‌తో వన్డే పోరుకు భారత జట్టు రంగం సిద్ధం చేసుకుంది. ఈ సిరీస్‌లో తొలి వన్డే రేపు వడోదర క్రికెట్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించిన ప్లేయింగ్ ఎలెవన్‌పై ఇప్పటికే స్పష్టత వచ్చింది.నిఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ బరిలోకి దిగడం ఖరారైంది. ఓపెనింగ్‌లో రోహిత్ శర్మతో పాటు శుభ్‌మాన్ గిల్ ఇన్నింగ్స్ ప్రారంభించనున్నారు. వన్‌డౌన్ స్థానంలో విరాట్ కోహ్లీ ఆడనున్నాడు. నాలుగో స్థానంలో శ్రేయాస్ అయ్యర్ తిరిగి జట్టులోకి వస్తున్నాడు. ఇటీవల విజయ్ హజారే ట్రోఫీలో అర్ధశతకంతో ఫామ్‌లోకి వచ్చిన అయ్యర్‌కు మళ్లీ అవకాశం కల్పించారు.నివికెట్ కీపర్ బాధ్యతలను కేఎల్ రాహుల్ నిర్వహించనున్నాడు. ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయనున్న రాహుల్ కారణంగా రిషబ్ పంత్ బెంచ్‌కే పరిమితం కానున్నాడు. ఆల్‌రౌండర్‌గా రవీంద్ర జడేజా ఆరో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. ఏడో స్థానానికి వాషింగ్టన్ సుందర్‌కు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి. అతడి ప్రస్తుత ఫామ్‌ను దృష్టిలో ఉంచుకుని జట్టులో చోటు ఖాయం అయినట్లు తెలుస్తోంది.నిబౌలింగ్ విభాగంలో మహమ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ వేగ బౌలింగ్ బాధ్యతలు చేపడతారు. స్పిన్ విభాగంలో కుల్దీప్ యాదవ్‌తో పాటు రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ కీలక పాత్ర పోషించనున్నారు. గంభీర్ రూపొందించిన ఈ ప్లాన్‌తో తొలి వన్డేలో కివీస్‌పై పైచేయి సాధించాలని టీమిండియా భావిస్తోంది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com